

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

302241

Regd No H 506. FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 298

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
శరీరములోని అశక్తతను అరికట్టి వెంటనే ఆపయినమునకు ఉత్తేజాన్ని కలిగించును
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్.
కలకత్తా - 1

విజయవాడ, బుధవారం 3-2-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

బెరూబారీని పాకిస్తాన్‌కు బదిలీ చేయకుండా సుప్రీంకోర్టు ఉత్తర్వు

ఐతే సరిహద్దుల గుర్తింపుకు వీలు : ఏప్రిల్ ఆఖరులో అప్పీలు విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: పశ్చిమ బెంగాల్‌లోని బెరుబారి చిలహతి ప్రాంతాలు పాకిస్తాన్‌కు బదిలీచేసే విషయంలో తుది ఉత్తర్వు జారీ చేయరాదని భారత్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. అయితే ఈ ప్రాంతంలో సరిహద్దు గుర్తింపు కార్యక్రమం కొనసాగగలదని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

బెరుబారి, చిలహతి ప్రాంతాలను పాకిస్తాన్‌కు బదిలీ చేయాలన్న ప్రతిపాదనను సవాలు చేస్తూ శ్రీ ఆర్. కె. సేన్, మరి అయిదుగురు చేసిన అప్పీలుపై ఏప్రిల్ ఆఖరివారంలో విచారణ జరపాలని కూడా సుప్రీం కోర్టు ఉత్తర్వు చేసింది.

1964 డిసెంబర్ 17 వ తేదీ కలకత్తా హైకోర్టు తన ఉత్తర్వుతో మంజూరు చేసిన సర్టిఫికేట్‌పై ఈ అప్పీలు సుప్రీం కోర్టుకు వచ్చింది. హైకోర్టు లోగడ ఈ పిటిషన్‌ను వ్యతిరేకించింది.

1958 సెప్టెంబర్ 10 వ తేదీన ఉభయ దేశాల ప్రధానుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి పాకిస్తాన్‌కు బెరుబారి, చిలహతి బదిలీ చేసి ప్రయోజనంతో వాటి విభజన జరిగిందని పిటిషనర్లు పేర్కొన్నారు.

ఈ ప్రాంతాలను పాకిస్తాన్‌కు బదిలీ చేసినట్లయితే, తాము కుటుంబాలు, ఆస్తిపాస్తులతోపాటు పాకిస్తాన్‌కు తోసి వేయబడి, భారతీయ పౌరసత్వాన్ని కోల్పోగలమని వారు పేర్కొన్నారు.

రోడ్డు రవాణా అభివృద్ధి

ఎక్కువ కేటాయించాం : బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2—"రాష్ట్రాలు ప్రస్తుతం ఉన్న స్థితిలో, బస్సులు ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో మనకున్న ఆర్థిక వనరులలో ప్రజలకు అధిక సౌకర్యాలు కలుగజేసి వారికి సాధ్యమైనంత ఏ విధంగా కలుగజేయవలసిందీ మీరంతా ఆలోచించాలి. నాలుగవ ప్రణాళిక గూర్చి మనం ఆలోచనలు చేసే సమయంలో రోడ్డు రవాణా వ్యవస్థల వ్యాప్తికి తెచ్చు హెచ్చు మార్పులు జరిగే మార్గాలను మీరు పరిశీలించాలి" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ మధ్యాహ్నం హుసేన్ సాగర్ భవనంలో రాష్ట్ర రోడ్డు రవాణా వ్యవస్థల 12 వ సమావేశానికి అధ్యక్షత వహించినూ చెప్పారు. కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ సమావేశాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర రవాణా శాఖ అధ్యక్షుడు

(మిగతా 5 వ పేజీ చూడండి)

టాగూర్ శతజయంతి

బహుమతి ఫలకాలు రాష్ట్రపతికి డా॥ స్కిర్వెట్జర్‌కు ప్రదానం

కలకత్తా, ఫిబ్రవరి 2 : 1962, 1963 సంవత్సరములకు టాగూరు శతజయంతి ఫలకాలను రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు, ఫ్రెంచినోబుల్ బహుమతి గ్రహీత డా. ఆల్బర్ట్ స్కిర్వెట్జర్‌కును బహూకరించారు. "మానవ నాగరికతకు వీరు చేసిన విశేషమైన కృషి చిహ్నంగా" విషియాటిక్ సొసయిటీ ఒక సమావేశంలో ఈ బహుమతి ప్రధానాలు చేసింది.

వీరిరువురూ ఈ బహుమతి ప్రధానానికి హాజరు కానందున ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు రాష్ట్రపతి తరఫునను, కలకత్తాలోని ఫ్రెంచి కార్యాలయోద్యోగి డా. స్కిర్వెట్జర్ తరఫున బహుమతులు స్వీకరించారు.

1964 సం. బహుమతి శాంతినికేతన్ కళాకారుడు శ్రీ నందలాల్ బోస్‌కు లభించింది.

ఆంధ్రాబ్ ప్రసంగం

న్యూఢిల్లీ అధికార వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ నిన్నటి రోజున చేసిన రేడియో ప్రసంగం "దురదృష్టకరమైన" దనీ, భారత, పాక్ సంబంధాలు మెరుగుదలకు దోహదం చేయజాలదని ఢిల్లీలోని అధికారవర్గాల వారు వ్యాఖ్యానించారు.

భారత రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలను జమ్మూ కాశ్మీర్‌కు వర్తింపజేయడంపై వ్యాఖ్యానిస్తూ "జమ్మూ కాశ్మీర్ పాకిస్తాన్ ప్రజలు ఆశిస్తున్నట్లుగా" ఈ వివాదానికి శాంతియుత పరిష్కారం జరగాలనే తుది పరిష్కారం "భారత దేశానికి అత్యంత సన్నదాయకం" కాగలదు అని ఆయూబ్‌ఖాన్ హెచ్చరిక చేశారు. పాకిస్తాన్ నాయకులు ఇటీవల భారత దేశానికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రకటనలకు ప్రత్యుత్తరమే ఆయూబ్ ప్రసంగం ఆశ్చర్యం కలిగించలేదని ఇక్కడి అధికార వర్గాలవారు వ్యాఖ్యానించారు.



17 న ఒరిస్సా శాసన సభ కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నిక

ప్రశాంతంగా జరగగలదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని భావం

భువనేశ్వర్, ఫిబ్రవరి 2

శ్రీ బిజోయ్ మిశ్రా స్థానంలో క్రొత్త నాయకుని ఎన్నుకోనేందుకు ఒరిస్సా శాసన సభ కాంగ్రెసు పార్టీ ఈ నెల 17 వ తేదీన సమావేశం కానుంది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నుంచి శ్రీ మిశ్రాకు టెలిగ్రాం అందగానే పార్టీ సమావేశం తేదీని నిర్ణయించినట్లు అధికార పూర్వకంగా తెలిసింది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బిజయ్‌కుమార్ పాణి నేడు కటక్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, క్రొత్త నాయకుని ఎన్నిక ప్రశాంతంగా జరుగగలదనే తాము ఆశిస్తున్నామన్నారు. అయితే ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుందని తాము స్పష్టంగా చెప్పలేమంటూ, కాంగ్రెస్‌వంటి ప్రజాస్వామ్య పార్టీలో ఏ ఒక్క సభ్యుడయినా విభిన్నాభిప్రాయాన్ని ప్రకటించవచ్చునని అన్నారు.

శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ మహంతి భువనేశ్వర్‌లో మాట్లాడుతూ కొత్త నాయకుని ఎన్నిక బాధ్యతను రాష్ట్ర శాసనసభా పార్టీకే వదలిపెడుతూ ప్రధాని శ్రీ శాస్త్రి ఇదివరకే స్పష్టం చేశారన్నారు.

బీహార్ బడ్జెట్ అంశాలు వెలడైనట్లు ఆరోపణ

పాట్నా, ఫిబ్రవరి 2—బీహార్ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటు ప్రతిపాదనలలోని కొన్ని అంశాలు ముందుగానే బయటపడినట్టు శాసన పరిషత్తు ప్రతినిధి సభ్యులైన శ్రీర పేరే ప్రసాదే సింగ్ (స్వతంత్ర సభ్యుడు), శ్రీ భోలా ప్రసాద్ (సంయుక్త సోషలిస్టు సభ్యుడు) నేడు ఆరోపించారు. ఈ కారణాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆర్థిక మంత్రి రాజీనామా చేయాలని వారు కోరారు.

హిందీ సమస్యపైనందు ప్రకటనపట్ల హర్షం

పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు 95 మంది ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: హిందీ యేతర భాషలు మాట్లాడే ప్రజలకు ఎట్టి విధమైన అసౌకర్యం కలుగని రీతిలో, అధికారభాషా కిలా పాల నిర్వహణలోనుండి హిందీని ప్రవేశ పెట్టడాన్ని క్రమబద్ధం చేయడం, పెంపొందించడం జరుగుతుందని జోయాంగ శాఖ మంత్రి శ్రీ నందా చెప్పిన వివరణ పట్ల పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులతో ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నవారు నేడు తమ సంతృప్తిని వ్యక్తపరచారు.

నేడిక్కడ ఒకటిన్నర గంటలసేపు జరిగిన ఈ సమావేశంలో సుమారు 95 మంది పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు. భాషా సమస్యపై ఇటీవల మద్రాసు లో సంభవించిన సంఘటనలు అతివాద కమ్యూనిస్టుల అరెస్టుల గురించి ఈ సమావేశం చర్చించింది.

సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ రేడియో ప్రసంగంలో తాను భాషా సమస్య పై వివరించిన విధానం పట్ల అందరూ సంతృప్తిని వ్యక్తపరిచారు" అని అది పూర్తిగా సంతృప్తి కరమైనదీ, ఆనందకరమైనదనీ" పేర్కొంటూ, దానిని విస్తృత ప్రచారం ద్వారా ప్రజలకు తెలియజేయాలని పార్టీ సభ్యులు సూచించారు.

అధికారభాషా విధానం పూర్వాపరాలను ఆ సమస్య పై ప్రభుత్వ వైఖరిని తాను రేడియో ప్రసంగంలో సుస్పష్టంగా వివరించినట్లు శ్రీ నందా పేర్కొన్నారు.

ఆ ప్రసంగంలోని నిర్దిష్టమైన హామీలకు సభ్యులు ప్రత్యేకించి హర్షాన్నివ్యక్తపరచారని ఆయన పేర్కొన్నారు. ఆ ప్రసంగంలోని ముఖ్యమైన భాగాలను ఆయన ఉదహరించారు అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టడం హఠాత్తుగా జరిగే మార్పు కాదనీ హిందీ భాష పరిచయం లేనివారికి ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా చేసేందుకై పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా హిందీతోబాటు ఇంగ్లీషును వాడకం కొనసాగింపునకు అవకాశం కల్పించబడినదనీ, అధికార కార్యకలాపాలు నిర్వహణలో హిందీ భాష పరిచయం లేనివారికి ఎట్టి చిక్కులుకలుగబోవనీ కేంద్ర సిబ్బంది నియామకాలలో కూడా ఎట్టి అన్యాయం జరుగబోదని ఆయన సుస్పష్టంగా హామీ ఇచ్చిన విషయం ఆయన పేర్కొన్నారు. "ప్రభుత్వ విధానానికి అత్యంత స్పష్టమైన వివరణ అని ఆయన అన్నారు. "హిందీ తదితర భారతీయ భాషా వ్యాప్తి అంటే ఇంగ్లీషు పట్ల ప్రతికూలత కాదు అన్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

4 వ ప్రణాళిక ఆఖరుకు 40% బస్సులజాతీయం

కేంద్ర మంత్రి ప్రకటన: రాష్ట్రాలకు ప్రత్యేక సహాయ నిధికి గురుమూర్తి సూచన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 2

నాలుగవ ప్రణాళికలో జాతీయంచేసే బస్సు మార్గాలకు సంబంధించిన పథకాలను రూపొందించడం జరుగుతున్నదనీ, ఈ ప్రణాళిక ఆఖరునాటికి దేశంలోని బస్సు రవాణాలో సూమారు 40 వంతుల మేరకు జాతీయీకరణ కావచ్చునని భావించబడుతున్నదనీ కేంద్ర రవాణా శాఖా మంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడిక్కడ వెల్లడించారు.

ప్రభుత్వ రోడ్డు రవాణా వ్యవస్థల 12 వ వార్షికోత్సవాలను శ్రీ రాజ్ బహదూర్ ప్రారంభిస్తూ పై విధంగా చెప్పారు.

ఆయన ఇంకా ఈ విధంగా చెప్పారు "పబ్లిక్ రవాణాశాఖలన్నిటి దేశంలో మొత్తం 120 వేల బస్సులు ఉండగా వీటిలో 48 వేల బస్సులు జాతీయం చేశారు.

"మూడవ ప్రణాళికలో రోడ్డు రవాణా వ్యవస్థకు రు. 250 కోట్లు ఉండగా, నాలుగవ ప్రణాళికలో రు. 100 కోట్లు ప్రభుత్వ రంగంలో తాత్కాలికంగా కేటాయించారు. అంటే రు. 30 కోట్లు కేంద్రానికి సంబంధించినవి. రు. 70 కోట్లు రాష్ట్రాలకు సంబంధించినవి.

"భవిష్యత్తు 80 వేల ప్రయాణీకుల బస్సులు ఉన్నాయి. అందులో మూడవంతు 27 వేల బస్సులు జాతీయం అయ్యాయి. జాతీయం చేయడంవల్ల ప్రజలకు, సిబ్బందికి సౌకర్యాలు మెరుగుపరచడం, రూటులు పొడిగించడం, బస్సులు చేయడంవల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ఇప్పటికే జాతీయం చేసిన రూటులలో ఆదాయం పెరిగింది. ఇప్పుడు ఆదాయం పెరగడానికి అవకాశం ఉన్నది. ఇప్పటికే జాతీయం చేసిన రూటులలో ఆదాయం పెరిగింది. ఇప్పుడు ఆదాయం పెరగడానికి అవకాశం ఉన్నది. ఇప్పటికే జాతీయం చేసిన రూటులలో ఆదాయం పెరిగింది. ఇప్పుడు ఆదాయం పెరగడానికి అవకాశం ఉన్నది.

బాధ్యత మనపై ఉంది.

"ప్రభుత్వ వ్యవస్థలు ప్రయివేట్ ఆపరేటర్లంత లాభాలు తెస్తూ ఉండక పోవచ్చు. అయితే ఇందులో మనకు లాభదృష్టి ప్రధానంకాదు. ప్రజలకు సేవ, అధిక సౌకర్యం కలుగచేయడం ప్రధాన లక్ష్యం. సమర్థత, పొదుపు సాధించి నప్పుడు గిట్టుబాటు దృష్టిని మనం నిర్లక్ష్యం చేయనా కరవలేదు. వాణిజ్య వ్యవస్థలో లాభదృష్టి ఉండవచ్చు. అయితే ఆ సందర్భంలో రాష్ట్ర రోడ్డు రవాణా వ్యవస్థలు మంచి ఫలితాలనే చూపించాయి. ఇంకా వాటిని మెరుగు చేయవలసిన అవసరం ఉన్నది.

ఈ సందర్భంలో పరిశోధనకు, శిక్షణకు ఒక కేంద్ర వ్యవస్థను ఏర్పరచాలి. అరిగిపోయిన భాగాలస్థానే కొత్త పరికరాలు తెచ్చే మార్గాలతో పరిశోధనలు చేయాలి. బొంబాయి, కలకత్తా వంటి పెద్ద పట్టణాలలో రద్దీ

(మిగతా 5 వ పేజీ చూడండి)

కోట్లకొలది రూపాయల హుండీలు బొంబాయి ఢిల్లీలలో పట్టివేత

ఏకకాలంలో రెండు నగరాలలో విస్తృతంగా దాడులు

బొంబాయి, ఫిబ్రవరి 2—

బొంబాయి, ఢిల్లీ నగరాలలో ఏక కాలంలో దాడులు జరిపి కోట్ల కొలది రూపాయల విలువగల "దొంగ హుండీ" పత్రాల రూపంలోని గుప్త నిధులను ఆదాయం పన్ను అధికారులు పట్టుకొన్నట్లు అధికారికంగా తెలుస్తున్నది.

ఈ దొంగ హుండీల రూపంలో దేశమంతటిలో ఉన్న లెక్కచూపని నిధులు ఒక్క బొంబాయిలోనే 100 కోట్ల రూపాయల మేరకు ఉండవచ్చునని ఒకరు అంచనా వేశారు.

డిసెంబర్, జనవరి నెలలలోను, దేశమంతటా జరిపిన దాడులను ఆదాయం పన్ను శాఖలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'హుండీల విభాగం' వారు నిర్వహించారు. ఈ చర్యల ఫలితంగా "హుండీల పేరిటజరిగే అక్రమ వ్యాపారం" నిర్మూలనంగత డిసెంబర్, జనవరినెలలో బొంబాయి నగరంలో జరిగిన దాడులలో 25 కోట్ల రూపాయల విలువగల హుండీలు స్వాధీనమైనట్లు తెలుస్తున్నది. గుప్త నిధుల

లో లావాదేవీలలో ఈ హుండీలు ఉపయోగపడుతూ వచ్చాయని తెలుస్తున్నది.

ఈ విషయంలో జరుగుతున్న దర్యాప్తు ముగిసిన నిమిషాలు మొత్తం 50 కోట్ల మేరకు ఈ హుండీలు ఉన్నట్లుగా నిర్ధారణ జరుగవచ్చు.

దొంగ హుండీ పత్రాలే కాక నగలను స్వదేశీ, విదేశీ కరెన్సీ నోట్లను, వారి రహస్య వ్యాపార కలాపాలనువివరించే పత్రాలు కూడా ఈ దాడులవలన పట్టుబడినట్లు తెలుస్తున్నది.

నేటి రాత్రి బాగా పొద్దు పోయేవరకు కూడా [illegible] పరిశీలన జరుగుతూనే ఉన్నది. పూర్తి కావడానికి మరి కొన్ని రోజులు పట్టవచ్చు.

—:o:—

విల్సన్ భారత్ పర్యటన

సెప్టెంబర్‌లో సంభవమట

లండన్, ఫిబ్రవరి 2: భారత్, పాకిస్తాన్ సందర్శనకు ఆహ్వానాలను బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ సూత్రప్రాయంగా ఆమోదించారని, బహుశా సెప్టెంబర్‌లో ఈ పర్యటన జరగవచ్చని అధికారులు నేడిక్కడ తెలియజేశారు.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సందర్శనకు ఆహ్వానాలను కూడా శ్రీ విల్సన్ సూత్రప్రాయంగా ఆమోదించారు.

పర్యటనకు తేదీలు ఇంకా నిర్ణయం కాలేదని అధికారులు చెప్పారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: బర్మా విస్తరణ సమితి అధ్యక్షుడు జనరల్ నెవిన్ భారత్‌లో ఎనిమిది రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం నాడు ప్రారంభమౌతుంది.

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభలు

జకర్తా, ఫిబ్రవరి 2—సోవియెట్ యూనియన్ తలపెట్టిన కమ్యూనిస్టు పార్టీల మహాసభను చైనా వ్యతిరేకిస్తున్నదని, ఈ మహాసభలో పాల్గొనబోదని చౌ ఎన్-లై చెప్పినట్టు "అంటారా" వార్తా సంస్థ తెలియజేసింది.

ప్రపంచ కమ్యూనిస్టు దేశాల మహాసభను సన్నాహంగా మార్చి 1 వ తేదీన 26 దేశాల కమ్యూనిస్టుపార్టీలు సమావేశం కావాలని రష్యా కోరింది.



ప్రత్యేకతతో తయారు చేయువారు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT. (P) 631 T.

మీ ప్రతిపైసకు ప్రతిఫలాన్నిచ్చే చిత్రం!


సి. పి. డబ్ల్యు. డి., నాగపూర్

హైదరాబాద్, సనత్‌నగర్‌నందలి ఆహార ధాన్యముల గిడ్డంగికి ఆదనపు వసతులు కలిగించు నిర్మాణము నిమిత్తము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగపూర్ సెంట్రల్ డివిజన్, పి. పి. డబ్ల్యు. డి. నాగపూరువారిచే టెండర్లు, 11-2 65 తేదీ మ. 3 గం. వరకు మరల కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ : రు 31435. టెండరు ఫారం ఖరీదు రు. 5 ఇతర వివరములకు 28—11—64 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

DA-XI 1458/64

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు 2—50 300 Model Letter Writer & Business Correspondence Rs, 2—50 పోస్టేజి అదనం A S MONEY & CO., (A.P.), 24, Veerasami Pillai St., Madras-1.

కావలెను

స్కైలకు 120 రు నుండి 220 రు. జీ ములు గల టెలిఫోను ఆపరేటరుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, ఆఫీసు స్టేషన్ మాస్టర్లుగను, P U.C. H.S.C S.S L C and Matric Passed or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను 1 రు ఎం ఒ, పంపిన ప్రాస్పెక్టస్ అప్లికేషన్ ఫారము అప్లికేషనుకు సంబంధము Principal, B T & T.T. College, Brodipet, Guntur 2(Regd. by Govt.)

ప్రకటన

హిందూపురం మునిసిపాలిటీ

1965—66 సం నకు మార్కెట్లు, బండిమోట్లు, వధశాలలు, వగైరాలకు ఫీజు వసూలుచేయు హక్కు గుత్తకు 1965 సం. ఫిబ్రవరి నెల 25వ తేదీన మధ్యాహ్నం 2 గంటలనుండి కమీషనరుగారిచేగాని, వారిచే నియమింపబడిన అధికారిచేగాని, బహిరంగముగా మునిసిపల్ ఆఫీసు ఆవరణములో వేలం చేయబడును వేలములో పాల్గొనువారు వేలం షరతుల ననుసరించి, డిపాజిట్టు చెల్లించి వేలములో పాల్గొనవలెను.

(సం, కె రామనాథం.
మునిసిపల్ ఆఫీసు, హిందూపురం } కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసర్.

ప్రకటన

గుంతకల్లు మునిసిపాలిటీ

1965—66 సంవత్సరమునకు గుంతకల్లు పురపాలక సంఘమువారి స్వాధీనాను భములోనున్న, దినపు మరియు వారపు మార్కెట్టు, మాంసపు మార్కెట్టు, బండ్ల పార్కింగు, కమేలాలు, హంపయ్య మార్కెట్టు మరియు ముదలగు వాటిగుత్తలు వసూలుచేయు హక్కును 1965 మార్చినెల 1వ తేదీ సోమవారము ఉదయం 11 గంటలకు మున్సిపల్ కమీషనరు కమీషనరు గారిచేగాని లేక వారిచే అధికారమివ్వబడిన వారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును

పై వేలమునకు సంబంధించిన వివరములు ఆఫీసు పనిచేయు కాలమునందు ఆఫీసునందు అడిగి తెలుసుకొనవచ్చును.

(సం) శం యస్. వర్మ, సహాయరావు.
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్.
మున్సిపల్ ఆఫీసు, గుంతకల్లు. 29—1—65

వేలం నోటీసు

ఆత్మకూరు గ్రామ పంచాయతి (కర్నూలు జిల్లా)

1965—66వ సంవత్సరమునకు ఆత్మకూరు పంచాయితికి చెందిన (1) వారపు సంత (2) దిన కూరగాయల సంత (3) బస్టాండు (4) బండ్లమోట్టు (5) కసేలాలు (6) మాంసపు మార్కెట్టు (7) బస్సుస్టాండు స్టాల్సు, (8 పంచాయితి బస్సుస్టాండు స్థలములలో ప్రస్తుతమున్న కాఫీ హోటల్ స్థలము (9) పంచాయితి సరిహద్దులలో పందిపెంటల ఎత్తుకొను హక్కు 22—2—65వ తేదీ ఉదయం 9 గంటలవరకు మరియు అవసరమైన మరు దినములలోను పంచాయితి ఆఫీసులో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలమునందు పాల్గొనదలచువారు సరియైన సొల్యెన్సి సర్టిఫికేటు శ్రీ తహశీల్‌దార్ వారివద్ద నుండి పొంది హాజరుపర్చి, నిర్ణయించిన ధరావత్తు చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. మరియు ఇందుకు సంబంధించిన తదితర విషయములు షరతులు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1965—66వ సం.నకు 22—2—65 తేదీ సాయంత్రం 3 గంటలవరకు ఈ క్రింద కనపరచినవాటికి టెండర్లు కోరబడుతున్నవి. అదే దినము 4—30 గంటలకు తెరువబడును.

1) పంచాయితి సరిహద్దులలో కసువు తోలుటకు రెండెద్దుల బండి మనిషితో సహా నెల 1 టికి ఎంతకు సప్లై చేయునది ధరావత్తు రు. 50 రెండు బండ్లకు,

(2 పంచాయితి ఏరియాలో మైలసీళ బండి తోలుటకు ఒక ఎద్దు లేక దున్న మనిషితోసహా నెల 1కి ఎంతకు సప్లై చేయునది. ధరావత్తు రు. 50.

3) ఆఫీసుకు కావలసిన స్టేషనరీసప్లై చేయుటకు ధరావత్తు రు. 50

(4 రెండవ వైట్ సాయిల్ బండికి దున్నపోతును సప్లై చేయుటకు నెల 1కి ఎంతకు సప్లై చేయునది. ధరావత్తు రు. 10

ఆత్మకూరు, 29-1-65 } (సం) కె సీయ్యయ్యదొర కార్యనిర్వాహకాధికారి.

రాజధాని వార్తలు

రెస్ మిలర్ల బియ్యం డీలర సమావేశం తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 1. ఇక్కడ జరుగుతున్న రైస్ మిలర్ల, ధాన్యం డీలర్ల సంఘపు సమావేశం నేడు ఒక తీర్మానం చేస్తూ బియ్యం, ధాన్య పర్తకులంతా తమ తమ స్థానిక పాలకులతో సంప్రదించి ఒక పద్ధతిలో సంఘాలను ఏర్పాటు చేసుకోడానికి అవసరమైన సత్వర చర్యలు తీసుకోవాలని కోరింది.

నెహ్రూ తైలవర్ణ చిత్రం రూ॥ 1000 బహుమతి

నవిలాలయంలో లోవర్ డివిజన్ క్లర్క్‌గా పనిచేస్తున్న శ్రీ రాబర్ట్ రచించిన నెహ్రూ తైలవర్ణ చిత్రానికి 1000 రూపాయలబహుమతినికూడా మంత్రివర్గం ఆమోదించింది.

* * *

హైదరాబాద్, ఫిబ్రవరి 1: దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనరులు, అసిస్టెంట్ కమిషనర్‌లకు 15 జీపులు మంజూరు చేసింది. నవిలాలయంవద్ద మత్స్యశాఖకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, నగర పాలక సంఘం భవనాలు నిర్మించుకొనేటందుకు కూడా మంత్రివర్గం ఆమోదించింది.

* * *

హైదరాబాదు, ఫిబ్రవరి 1 : కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డా. కె. ఎల్. రావు ఈ 8వ తేదీన ఢిల్లీనుంచి ఇక్కడకు విమానంలో వస్తారు. ఆ రోజునే ఇక్కడ నుంచి విజయ డకు విమానంలో బయలుదేరి వెడతారు. 11వ తేదీన జగ్గయ్యపేట నుంచి తిరిగి ఇక్కడకువచ్చి, ఆ రోజునే విమానంలో ఢిల్లీకి ప్రమాణ వవుతారు. హైదరాబాదులో ఉండగా ఆయన లేక్ వ్యూ అతిథి భవనంలో బస చేస్తారు.

* * *

శాసన సభ నిబంధనల తాత్కాలికసంఘం ఈ 15 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సమావేశమవుతుంది. శాసన సభ మందిరంలో ఏర్పాటు కానున్న ఈ సమావేశం 16 వ తేదీన కూడా కొనసాగుతుంది.

విజయవాడ వార్తలు

జవహర్ జ్యోతి

ఫిబ్రవరి 2వ కాకినాడకు చేరిన జవహర్ జ్యోతిని 5వ తేదీన హనుమాన్ జంక్షన్ వద్ద కృష్ణా జిల్లా యువజన కాంగ్రెసువారు అందుకుంటారు. అక్కడినుంచి దానిని గుడివాడమీదుగా బందరుకు మేళతాళాలతో తీసుకు వెడతారు. 6వ తేదీన బందరునుంచి విజయవాడకు తీసుకువచ్చి, సాయంకాలం బహిరంగ సభ ఏర్పాటు చేస్తారని జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కృష్ణజీరావు ప్రకటించారు.

తోళ్ళ పరిశ్రమలు

విజయవాడ చర్మకార్మిక సంఘంవారు, రాష్ట్ర సలహా బోర్డుకు ఉపాధ్యక్షులుగా నియమితులైన శ్రీ వి. రామారావుగారికి వించిపేటలో సన్మానం చేశారు. ఊరేగింపుతో సభావేదికకు కొనిపోయారు. విజయవాడ— హైదరాబాదులలో తోళ్ల పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ రామారావుగారు ఈ సభలో చెప్పారు. సభకు శ్రీ అప్పికట్ల జోసెఫ్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. కన్నకయ్య, జె. కొమ్యూల్, పి. చినపిచ్చయ్య, పి. ఎస్. చంద్రరావు ప్రభృతులు ఈ సభలో ప్రసంగించారు. శ్రీ పి. హెచ్. రామారావు అభినందనాలతో సభ ముగిసింది. వించిపేట క్రైస్తవ యువజనసిగువారు కూడా ఒక సభను ఏర్పాటు చేశారు.

హిందీ పరీక్షలు

గుంటూర్‌లోని ఎస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలులో ఆంధ్ర సారస్వత పరిషత్తు, (హైదరాబాదు) వారి జూనియర్ పండిట్, విశారద, పూర్వ—ఉత్తర భాగాల పరీక్షలు ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో జరగగలవని విజయవాడ కేంద్ర వ్యవస్థాపకులు శ్రీ వి. శ్యామసుందరరావ్‌గారు ప్రకటించారు.

కన్నడ సేవాసంఘం

కన్నడ సేవాసంఘంవారు జరిపిన పురందరదాస సంకీర్తనల పోటీలో కుమారి మల్లాది గిరిజ (ఏలూరు) ప్రథమ బహుమతి (తాంబూర) పొందింది. కుమారి వింజమూరి వెంకటసూర్య సుబ్బలక్ష్మి (విజయవాడ) రెండవ బహుమతి పొందింది. కుమారి గరికపాటి అన్నపూర్ణ (విజయవాడ), శ్రీ మల్లాది రామకృష్ణ శర్మ గార్లకుకూడా ప్రశంసా బహుమతులు లభించాయి. శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీ కాంతయ్యగార్లు జడ్జీలుగా వ్యవహరించారు. శ్రీమతి జయ భండారి, శ్రీ కె. వి. గోపాలరావు, శ్రీ ఆర్. వి. సోమయాజులు, డాక్టర్. పి. వి. అశార్, శ్రీ హెచ్. టి. వాసుదేవరావుగార్లు ఈ బహుమతులను బహూకరించారు. జాయింటు కార్యదర్శి శ్రీ బి. కె. అనంతమూర్తిగారు అభినందనాలు చెప్పారు.

* * *

విజయవాడ సహజ శిల్ప కవితా కళాకేంద్రం వారు ప్రముఖ ఆటో మొబయిల్ ఇంజనీర్, సుప్రసిద్ధ శిల్పి శ్రీ గొర్తి అన్నయ్యాచార్యులుగారి ఆకస్మిక మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు. పౌర సన్మానానికి ఏర్పాటు జరుగుచున్న సమయంలో వీరు మరణించడం నిష్ణాతబ్రాహ్మణ వర్గీయులకు తీరని నష్టంగా భావిస్తున్నట్లు ప్రకటించారు.

ధవళేశ్వరం ఆనకట్టపై బరువు వాహనాల నిషేధం

రాజమండ్రి, ఫిబ్రవరి 2: ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ధవళేశ్వరం వద్ద గల గోదావరి ఆనకట్టపై ఒక టన్ను బరువుకు మించని చిన్నకార్ల రాకిపోకలకు మాత్రమే అనుమతిస్తారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వరదాచారి ప్రకటించారు.(స్వ.వి.)

విజయవాడ, ఫిబ్రవరి 1 : అఖిలభారత ఆహార కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ టి. ఏ. పాయిగారు విజయవాడ విచ్చేయు సందర్భములో రైసుమిల్లర్లు రైసు వ్యాపారస్తులు వారిని ఫిబ్రవరి 4వ తేదీ కలుసుకొని సంప్రదింపులు చేయగలరని తెలియుచున్నది.

మార్కెట్ ధరలు

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

శుక్రవారం, ఫిబ్రవరి 2

వెండి కిలోగ్రాం	రు. 276.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.80
స్థానిక (దావళి) వెండి (12 కి. గ.)	రు. 269.00
చిల్లర ధర	రు. 2.70

వేరుశనగ నూనె

శుక్రవారం గిడ్డంగివద్ద చిల్లరగా

100 కిలోగ్రాముల రెక్కీ	రు 230.00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాం

బోల్డు	
మధ్యరకం	
కోడైపలాటి	రు 94.00

ఆముదం

(100 కిలోగ్రాం)

శిరువత్తూరు	రు. 205.00

కొబ్బరినూనె

సిలాన్ యం. యస్.	రు 57.00
ఆగోన్	రు 56.25
రాజా	రు. 56.25

వేరుశెనగ పిండి

72 కిలో గాముల బస్తా	రు. 35.25

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం: ఫిబ్రవరి 4 :

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.40 ఆం. వా. 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 నిలయవిద్వాంసులు 7.45 సంగీత శిక్షణ 8.15 విజయవాడ వలె

మ. 11.45 మాధ్యమిక పాఠశాలలకు 12.15 బి వలె 12.30 కార్మికుల కార్యక్రమము 1.40 హిం. వా. 2.00 బృందగానం 2.10 ఉ. వా. 2.20 మలి కార్టున్ మ్యూజర్.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రసుతాంశం 6.20 బి వలె 7.45 రాగం, తానం, పల్లవి 8.45 అన్వర్ హుస్సేన్‌ఖాన్ 9.15 ఉ. వా. 9.30 విజయవాడ వలె 10.00 శాస్త్రీయ సంగీత్ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

కడప

(265.5 మీ)

విశాఖపట్నం

(322.6 మీ)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వలె 8.00 ఎ వలె.

మ. 11.45 ఎ వలె 12.15 లలిత సంగీతం 12.30 ఎ వలె 1.00 వీణ 1.30 చిత్రసీమ 1.40 ఎ వలె 2.10 ఐ. భువనేశ్వరి.

సా. 6.00 ఎ వలె 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 క్రీడారంగసమీక్ష 7.40 విరామ సంగీతం 7.45 ఎ వలె 8.30 ఐ. భువనేశ్వరి 8.55 ఎ వలె 10.00 ఐ. భువనేశ్వరి 10.30 ఎ వలె 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.40 ఆం. వా. 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 చతురంగం 7.30 మిట్టపొడ్డి సత్యవతి 8.15 ప్రాంజలి 8.30 టి. ఎస్. అచ్చప్పు.

మ. 11.30 వాద్యసంగీతం 11.45 మాధ్యమిక పాఠశాలలకు 12.15 వార్తలు—వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 టి. ఎస్. అచ్చప్పు 1.30 లలిత సంగీతం 1.40 హిం. వా.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాం వా 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.30 ఫిల్మ్ సంగీతం 7.45 రాగం, తానం, పల్లవి 8.45 లలిత సంగీతం 9.25 విరామసంగీతం 9.30 రూపకము 10.00 పాటలు 10.15 కృతులు 10.30 ఆం. వా. 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6.45 మంగళగానం 6.50 నేటి కార్యక్రమ వివరణ 6.55 అరుల్‌వాక్కు 7.00 తుదిప్పాడుగల్ 7.15 త. వా. 7.30 వయొలిన్ 8.00 మధురగీతం.

మ. 1.00 మహిళామండలి (నాటిక) 1.30 గానమంజరి 1.40 హిం. వా. 2.00 త. వా.

సా. 5.30 గంగా రంగనాథన్ 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.15 సెయిది కురిప్పుగల్ 6.20 గ్రామస్థులకు 7.00 సెయిది విళక్కం 7.15 త. వా. 7.40 పాడియగుహం 7.50 నాటిక (తమిళం) 8.05 గీతమంజరి 8.40 వాద్యసంగీతం 9.00 గంగారంగనాథన్ 9.30 రూపకము 10.00 సంగీతామృతం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3 మీ 60.98 మీ)

ఉ. 6.40 ఆం. వా. 6.45 ఎ వలె 7.15 సంగీతమంజరి 7.30 ఎ వలె.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 1.00 మదురై బి. ఎ. రామమూర్తి 1.40 గీతమంజరి.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వలె 6.30 కార్యక్రమ వివరణ 6.35 వయొలిన్ 7.15 నిలయవిద్వాంసులు 7.30 మదురై బి. ఎ. రామమూర్తి 7.45 రాగం, తానం, పల్లవి 8.30 శ్రోతలు కోరిన పాటలు 9.30 రూపకము 10.00 ఎ వలె 10.30 ఆం. వా. 10.35 కవిగోష్ఠి (ఉర్దూ) 12.00 ప్రసారసమాప్తి, జనగణమన.

టైప్‌రైటింగ్ లోయర్, హయ్యర్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 2: 1964 నవంబర్‌లో జరిగిన టైప్ రైటింగ్ (వ్రాత) పరీక్షలలో ఈ దిగువ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ప్రాక్టికల్, థీరక్ పరీక్షలు ఫిబ్రవరి 16 నుంచి 18 వరకు జరుగుతాయి.

లోయర్ గ్రేడు

బెంగుళూర్ : 2 4 6 7 12 13 14 15 17 18 19

శ్రీకాకుళం : 20 24 46 54 57 58 60 62 65 66 73 75 76 79 80

విశాఖపట్నం : 102 03 05 07 08 09 10 11 12 13 15 20 23 24 25 27 28 29 32 34 36 37 38 40 41 42 43 44 49 65 67 71 72 74 82 90 92 93 94 95 96 98 99 200 06 09 27 38 39 40 41 44 55 60 61 64 65 66 68 69 70 73 74 76 77 79 95 96 97 300 01 05 06 07 08 09 13 14 15 16 17 18 19 20 22 24 25 27 28 29 30 31 32 33 36 37 38 39 43 44 47 48 50 51 52 54 55 56 57 58 60 61 62 63 64 83 414 15 19 25 33 35 45 47 48 50 57 72 73

విజయనగరం : 481 82 88 89 90 92 93 505 06 10 12 13 24 27 31 37 38 39 52 53 56 58 60 63 64 68 71 73 76 77 83 87

కాకినాడ : 606 10 12 13 23 24 26 28 30 31 34 35 36 37 39 41 51 52 53 54 56 58 62 63 66 68 70 72 73 75 76 78 79 91 95 98 702 05 06 07 17 34 35 36 37 39 44 45 46 50 52 53 55 57 87 89 92 93 95 805 08 10 14 15 19 20 22 27 28 31 38 40 41 42 45 48 49 50 51 53 54 65 66 70 75 76 77 78 80 82 84 903 20 26 35 37 42 49 53 55 64 66 78 79 84 88 90 91

అమలాపురం : 1020 21 24 30 31 32 34 35 36 43 46 47 49 51 54 55 56 57 62 76 80 81 85 86 88 90

రాజమండ్రి : 1100 02 06 08 13 14 26 27 28 31 32 33 36 39 40 41 45 46 61 66 69 70 74 75 76 81 82 83 84 85 86 99 1200 01 03 12 13 16 17 38 40 41 44 47 48 52 77 81 83 94 97 మరియు 1311 ఎ.

ఏలూరు : 1313 14 19 24 25 26 28 31 33 36 37 40 45 46 49 50 51 52 54 55 56 59 62 63 73 1414 16 17 20 21 22 23 26 28 29 30 33 35 58 59 61 62 63 64 71 72 73 74 మరియు 75.

భీమవరం : 1476 78 80 82 86 87 93 94 95 96 98 99 1505 7 9 10 16 17 20 23 27 28 29 32 47 49 54 55 58 59 62 63 64 65 67 68.

పాలకొల్లు : 1592 96 97 98 99 1600 07 09 14 16 17 18 20 23 24 28 29 37 41 42 43 45 46 47 48 60 69 70 71 73 74 77 80 81 82 83 1710 12 13 15 20 24 25 28 29

తాడేపల్లిగూడెం : 1747 50 55 71 94 95 98 99 1809 10 11 14 16 17 24 25 26 32 36 46 57 58 59 61 62 67 80 82 83 84 85 86 87 88 89.

మచిలీపట్నం : 1908 09 11 13 20 22 24 25 27 29 34 36 38 39 46 47 48 49 50 52 56 60 63 64 65 70 73 75 78 80 81 86 88 2028 30 31 33 35 37 38 44 45 62 63 64 65 72 73 76 80 85 91 92 94 95 96 97 98 99 2101 02 03 04 08 09 12 13 15 17 21 22 23 25 29 31 49 55 56 63 70 72 73 75 77 78 82 83 95 96 97 98 2203 04 06 08 16 18 19 37 39 40 43 45 50 51 52 53 54 55.

విజయవాడ : 2263 66 68 69 71 74 82 83 84 85 97 98 2300 03 04 09 10 12 13 14 15 19 20 21 50 52 70 71 72 76 77 78 80 81 84 86 87 89 90 94 2427 29 35 37 41 44 45 52 54 57 59 66 67 84 87 90 95 96 97 2513 19 21 22 24 25 29 31 45 47 53 57 59 61 66 68 69 71 72 73 74 76 78 79 80 81 83 84 86 87 2601 02 06 19 21 25 31 32 47 51 52 53 54 55 56 59 61 65 66 67 70 83 90 99 2702 10 12 16 18 21 23 34 35 36 41 42 44 47 50 51 52 53 63 65 66 68 69 71 75 80 87 92 93 94 98.

గుంటూరు : 2804 06 11 12 13 14 20 21 22 23 25 30 33 35 60 68 70 71 72 73 75 78 81 82 83 85 86 87 2910 17 25 27 31 32 33 34 36 37 38 40 41 54 55 56 58 59 60 62 63 64 66 67 69 71 72 73 75 76 79 81 82 83 84 85 87 89 90 91 92 93 97 98 3000 31 33 34 35 38 39 45 48 49 50 75 76 77 80 82 84 85 86 87 89 90 91 92 94 95 97 3115 22 23 25 26 31 32 34 35 37 42 45 46 65 74 77 79 80 81 82 84 85 86 87 3200 01 03 04 06 09 10 17.

బాపట్ల : 3221 23 28 32 33 34 37 40 43 44 47 55 57 58 59 60 62 65 66 67 68 70 73 74 77 78 80 84 85 86 87 88 90 93 3304 08 09 10 11 22 26 27 35 36 37 38 40 43 45 46 48 49 51 53 56 67 68 72 80 81

తెనాలి : 3393 94 95 96 97 98 99 3400 01 02 03 04 05 06 07 20 21 23 25 27 28 29 30 33 37 38 39 40 41 53 54 55 58 59 60 61 62 63 65 66 69 70 71 73 74 75 76 78 79 80 82 83 87 88 89 92 94 3532 33 34 35 36 37 38 39 52 53 56 59 61 63 64 66 69 79 80 82 83 84 85 87 89 90 91 92 94 95 97 3601 02 03 04 05 20 21 29 30 31 33 34 35 37 40 42 44 45 46 49 50 52 53 55 57 72 73 75 79 94 95 99 3700 02 05 09 11 12 15 16 17 18 19 21 22 24 25 26 27 30 31 32 33 36 50 52 53 55 63 65 69 72 73 74 76 77 78 83 84 86 87 88 89 91 92 93 94 95 98 3800 03 04 05 06 16 17 18 19 20 22 24 25 26 27 30 33 34 37 38 40 41 43 44 65 67 68.

ఒంగోలు : 3884 87 88 89 91 92 98 99 3900 01 04 05 06 08 10 11 13 15 16 17 18 20 21 22 36 39 40 42 44 50 53 60 69 70 71 75.

నెల్లూరు : 3976 77 78 84 86 89 4002 03 05 10 11 27 30 31 34 37 38 39 40 42 43 44 45 51 52 56 57 58 59 68 71 72 74 76 78 79 82 83 84 85 86 87 89 90 91 92 93 94 95 96.

కర్నూలు : 4118 29 34 35 37 38 40 44 46 48 52 54 55 56 58 60 61 62 63 70 78 81 84 87 88 92 97 4201 02 04 14 17 18 21 22 27 29 34 35 40 49 55 57 59 70 79 88 89 90 92 95 96 4300 01 02 03 04 06 07 08 14 16 21 22 23 29 34 35 37.

ఆదోని : 4360 75 78 81 82 83 86 88 89 91 95 99 4001 03 16 17 18 19.

అనంతపూర్ : 4423 24 25 27 30 31 32 33 46 47 48 49 52 54 55 56 57 58 61 62 64 65 66 80 81 83 87 90 92 93 99 4500 08 14 15 21 23 24 27 29 42 43 44 48 53 55 59 60 71.

కడప : 4578 81 85 86 87 91 95 4617 18 19 20 21 22 31 32 33 37 38 40 55 60 62 63 64 65 72 74 75 88 90 94 98 4712.

చిత్తూరు : 4720 25 27 28 31 32 33 34 35 36 37 39 41 42 45 46 48 50 52 71 73 75 77 78 94.

తిరుపతి : 4813 14 15 18 19 21 22 23 25 27 28 30 31 32 33 34 46 51 55 56 71 72 73 74 75 76 79 80 82 84 86 89 91 92.

హైదరాబాద్ : 4903 12 23 26 27 30 32 37 63 67 69 71 76 77 78 5013 15 18 22 23 24 26 28 33 38 46 50 52 55 56 58 64 66 67 68 72 73 79 95 99 5100 02 06 07 25 29 35 52 57 59 81 84 5200 04 21 25 31 44 56 62 64 81 82 83 84 86 87 90 91 92 95 96 97 98 5302 04 08 12 17 24 35 36 42 43 52 57 63 75 90 5404 16 17 21 22 23 43 45 46 47 48 50 54 57 61 98 5501 09 10 15 17 18 22 34 39 41 42 45 48 52 59 64 65 66 67 68 88 91 99 5605 18 23 24 26 28 29 63 76 86 89 92 95 96 97 5704 10 11 17 33 35 39 40 43 45 46 48 57 61 72 74 81 82 83 84 92 5816 17 19 21 22 24 25 26 28 43 44 45 46 48 49 50 51 52 54 61 95 94 96 97 98 5900 03 10 12 13 16 20 21 27 28 32 34 35 36 39 40 43 47 48 49 53 75 79 80 81 82 87 90 91 92 94 96 6001 06 08 09 13 16 39 46 47 48 50 51 52 53 57 59 6102 12 19 23 25 28 6203.

సికింద్రాబాద్ : 6216 17 31 38 40 41 42 43 44 45 46 47 49 55 58 60 65 96 6300 20 21 30 31 32 33 34 36 37 39 44 56 61 63 93 98 99 6400 04 07 09 17 18 27 29 30 32 33 34 37 39 41 45 51 67 69 72 79 85 90 91 94 95 6507 08 15 27 28 46 49 68.

వరంగల్ : 6584 91 93 96 97 99 6601 03 06 07 09 10 11 12 14 16 17 18 19 22 25 26 28 29 36 42 43 44 45 46 47 56 58 59 60 66 67 68 80 81 82 85 86 89 91 6700 01 03 05 06 08 09 10 11 12 14 15 17 26 29 35 37.

నిజామాబాద్ : 6738 41 45 46 55 58 59 61 74 75 86.

నర్సారావుపేట : 6790 92 94 96 97 6800 01 02 03 05 20 21 22 25 26 34 35.

హయ్యర్‌గ్రేడ్ : బరంపూర్ : లేరు.

శ్రీకాకుళం : 50 51 85 87 92 95 100.

విశాఖపట్నం : 116 17 18 19 52 54 59 60 214 16 26 85 86 88 91 93 94 302 82 85 86 87 88 89 91 92 93 96 97 98 99 41 03 04 06 08 12 13 37 38 76 77.

విజయనగరం : 484 516 32 45 89 93 94 95 96 98 99 600 01 03 05.

కాకినాడ : 617 19 21 44 47 82 84 86 88 727 29 30 63 64 69 70 84 99 857 59 86 88 92 96 97 943 70 93 1000.

అమలాపురం : 1005 06 07 08 41 65 70 71 72 73 83 92 93 95 96.

రాజమండ్రి : 1115 47 50 52 58 59 60 88 89 90 92 93 94 1208 09 24 25 42 53 54 57 60 62 69 70 71 85 96 99 1300 02.

ఏలూరు : 1368 69 75 79 80 86 87 89 91 98 99 1403 41 45 65 67 69.

భీమవరం : 1488 1500 01 02 03 11 12 34 35 36 39 73 74 75 76 77 78 79 81 86 89 90.

పాలకొల్లు : 1602 05 12 22 49 51 54 55 57 84 86 87 88 92 99 1700 01 02 04 31 39 40 41 42 44.

తాడేపల్లిగూడెం : 1777 78 79 81 82 84 85 93.

తణుకు : 1818 19 20 29 63 64 72 73 74 92 93.

మచిలీపట్నం : 1904 05 92 93 94 96 99 2000 01 02 09 10 14 26 40 41 46 47 48 50 53 54 88 2133 39 40 50 84 86 87 89 90 91 92 2221 25 25 29 30 31 34.

విజయవాడ : 2281 93 2323 24 26 29 30 34 35 39 68 99 2401 03 04 05 07 08 10 14 16 25 32 34 36 75 78 79 80 2501 02 03 05 64 90 91 92 2604 26 28 58 92 94 2726 27 30 58 60 78 2800 01.

గుంటూరు : 2838 39 40 45 57 89 95 2916 18 20 23 24 44 3003 05 06 10 17 52 56 58 60 67 68 72 99 3106 08 17 19 55 56 58 59 60 99 3212

బాపట్ల : 3254 94 98 99 3300 01 32 60 61 73 75.

తెనాలి : 3409 10 11 12 13 18 19 49 95 96 97 99 3500 03 04 07 08 09 10 12 14 16 18 19 23 26 42 43 44 48 70 71 72 73 75 3607 12 14 60 61 63 64 65 66 69 71 87 88 97 3701 28 34 37 44 46 47 3812 13 14 46 47 48 50 60 61 62 74 75 78 81ఎ.

ఒంగోలు 3885 86 95 3923 24 25 26 27 29 30 32 46 47 58 59 65 67.

నెల్లూరు : 4014 19 20 21 22 23 26 50 97 4101 02 07 08 10 14 15.

కర్నూలు : 4130 66 67 68 69 71 72 77 79 94 95 96 4207 08 09 11 32 52 63 75 4328 38 39 44 46 48 49 50 52 53 54 55 57.

ఆదోని : 4362 63 67 68 69 70 72 73 87 4411 20.

అనంతపూర్ : 4435 36 38 67 68 70 72 75 77 78 98 4506 35 36 38 40 45 54 62 66 68.

కడప : 4604 06 10 11 15 49 51 53 69 70 79 82 4702 09 10.

చిత్తూరు : 4757 59 64 66 67 82 98 99.

తిరుపతి : 4809 40 43 48 50 68 93 98 99 4900

హైదరాబాద్ : 6917 24 41 [illegible] 14 31 39.

క్రీడారంగం

పాక్-న్యూజిలాండ్‌ల క్రికెట్

లక్నౌ, ఫిబ్రవరి 2 : పాకిస్తాన్, న్యూజిలాండ్ క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మాచీ నేటితో ఇక్కడ డ్రాగా అంతం అయింది.

స్పోర్ట్స్ కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: తృతీయ స్పోర్ట్స్ కాంగ్రెస్ భారత్ దేశంలో వచ్చేసిడాది జరుగగలదని తెలుస్తోంది.

ఇస్పాహాన్ కప్ హాకీ

పథుర్రై, ఫిబ్రవరి 2 : హిందూస్తాన్ ఏర్ క్రాఫ్ట్ జట్టు నిన్న ఇక్కడ జరిగిన హాకీ పోటీలో స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ క్లబ్బు జట్టును ఓడించి ఇస్పాహాన్ టోర్నమెంటు ఫైనల్స్ చేరుకున్నారు.

కృష్ణన్ ప్రపంచ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : భారత ఆసియాల టెన్నిస్ ఛాంపియన్ రామనాథన్ కృష్ణన్ త్వరలోనే అమెరికా, వెస్ట్ ఇండీస్, ఇటలీ, బ్రిటన్‌లలో టెన్నిస్ పర్యటన చేయనున్నట్లు తెలుస్తోంది. అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘం ఆమోదంతో ఇది ఖరారైనట్లే.

—o:o—

కల్తీల నిరోధక చట్టానికి నిరసన

హర్తాళ్‌కు కాకినాడ చిల్లర వర్తకుల నిర్ణయం

(స్వ య విలేఖరి)

కాకినాడ జనవరి 31 : ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం పేరుమీద జరుగుతున్న

హిందీ వ్యాప్తిలో సరళ వైఖరి

ముఖ్యమంత్రి ప్రధాని హెచ్చరిక

హిందీ యేతర రాష్ట్రాలకు భాషపై స్వేచ్ఛ కలదని ఉద్యోగాలలో యిబ్బందులుండవని హామీ

ఎర్నాకులం, ఫిబ్రవరి 1 :

హిందీ భాషాభివృద్ధికీ, వ్యాప్తికీ కృషి చేయటంలో విశేష మైన మెలకువ ఎంతో అవసరమని, హిందీ భాష మాట్లాడే వారికి నేడు ప్రధాని శ్రీ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

వారి ప్రసంగాలూ, వాటిలో ఉపయోగించే భాష ఎవరికీ బాధ కలుగుకుండా వుండాలనీ, ముఖ్యంగా హిందీయేతర ప్రాంతాలవారికి ఎటువంటి క్లేశమూ కలుగకుండా వారు వ్యవహరించాలనీ ఆయన హెచ్చరించారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ కేరళ విభాగం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ శాస్త్రి ప్రసంగించారు. హిందీ భాషను ఎవరి పైనమా బలవంతంగా రుద్దే అభిప్రాయం లేనప్పటికీ, హిందీ భాషాభివృద్ధికై దాని ఉపయోగాన్ని ఎక్కువ చేయాలని ఆయన అన్నారు.

హిందీయేతర ప్రజలకు సంబంధించినంత వరకు వారి ఈ విషయం త్వరితగతిని అవలంబించ నవసరం లేదని శ్రీ శాస్త్రి అన్నారు.

హిందీ మాట్లాడేవారూ, హిందీ అభిమానులూ ఈ భాషను నేర్చుకొని, దాని విస్తరణకు పాటుపడేందుకు వారికి హక్కు వుందనీ అయితే దేశ సమైక్యతను ముఖ్యంగా దృష్టిలో వుంచుకోవాలనీ ఆయన అన్నారు. మన సరిహద్దులలో శత్రువుల వలన క్లిష్ట సమస్యలు ఉత్పన్న మవుతున్న ఈ కాలంలో దేశ సమైక్యత అతి ముఖ్యమనీ, సమైక్యత లేనిచో దేశ పురోగతి సాధించలేమనీ ఆయన ప్రకటించారు.

హిందీ ప్రచారాని! కొన్ని ప్రాంతాలలో ప్రతికూల్యాల వ్యక్తమైనప్పటికీ ఓర్పు వహించవలసిందనీ ఆయన హిందీ భాషాభిమానులను కోరారు

హిందీ ప్రచారక సభ నిర్వహించిన రజతోత్సవ పరీక్షలు స్వీకరించిన విద్యార్థులకు ఆయన యోగ్యతా పత్రాలు బహూకరించారు.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ మాజీ కార్యదర్శి శ్రీ కె పి. మాధవన్ నాయర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

1965 జనవరి 26 నుండి రాజ్యాంగ రీత్యా హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టి నప్పటికీ పరిస్థితిలో ఎట్టి మార్పూ లేదని ఆయన ప్రకటించారు.

తమ తమ రాష్ట్రాలలో ఏ భాష అధికార భాషగా వుండవలసింది రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయించుకోవచ్చునని ఆయన తెలియజేశారు

హిందీ భాష మాట్లాడే రాష్ట్రాలలో ప్రభుత్వ కార్యకలాపాలకు హిందీనే ఉపయోగించాలని నిర్ణయించడానికి కారణం హిందీని అభివృద్ధి చేయడానికి మటుకే. హిందీ మాట్లాడని ప్రాంతాలు ఈ విషయంలో త్వరితగతిలో చర్యలు తీసుకోనవలసిన అవసరం లేదని శ్రీ శాస్త్రి అన్నారు.

హిందీ తెలియని వారికి ఉద్యోగాలు సంపాయించ వీలుటంలేగాని, ఉద్యోగాలలో ప్రవేశించిన వాండటంలోగాని ఎట్టి యిబ్బందీ వుండదని ఆయన హామీ యిచ్చారు. ఈ తరం వారిలో హిందీ వ్యాప్తి చేయటం దుర్భర మనే విషయం అందరూ గుర్తుంచుకోవాలి. కనుక ఈ విషయంలో తొందరపాటు తగదు. హిందీ వ్యాప్తిని బలవంతం వలనగాక ప్రోత్సాహము వలనే సాధించాలి. ప్రజలలో ఈ విషయమై భయాందోళనలు వుంటే వాటిని చర్యల వలన నివారించాలని శ్రీ శాస్త్రి వివరించారు

హిందీపల కలిగే ఇబ్బందులు

దక్షిణాది ఎం. పి. ల పరిశీలన

బెంగుళూరు, జనవరి 31 : జనవరి 26వ తేదీ నుంచి హిందీ అధికార భాష అయినందువల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించేందుకు దక్షిణాది రాష్ట్రాలకు, పశ్చిమ బెంగాల్కు చెందిన పార్లమెంటు సభ్యులు నేడూరు పార్లమెంటు సమావేశ మయ్యేలోగా ఢిల్లీలో కలుసుకుంటారని నేటి రాత్రి ఇక్కడ తెలిసింది.

హిందీ అధికార భాష కావటం వల్ల హిందీ మాతృభాష కాని ప్రాంతాల ప్రజలకు కలిగే ఇబ్బందులను ఈ సమావేశం విపులంగా పరిశీలిస్తుంది.

హిందీ వల్ల ఫెడరేషన్ ఖర్చులు కలుగుతాయని పార్లమెంటు సభ్యులకు అనిపిస్తే, వారు వాటి జాబితా అందాలని చేసే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లగలరని కూడా తెలుస్తోంది.

అనువాద సమస్య హిందీలో ప్రసంగం

నేడు లిల్యాలో జరుగ శాసనసభ్యుల సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ తమ ప్రసంగాన్ని హిందీలో చేశారు.

1965—66 లోపలు రాష్ట్రంలో 75 లక్షల ఎకరాల అదనపు భూమి సాగులోకి

మద్రాసు రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలలు ఈ ఆర్థికసం ఈనెల 10 వ తేదీలోపు ఇవ్వవలసిన నివేదికలు మద్రాసులో సమావేశమైన మంత్రి శ్రీ భక్తవత్సలం తెలిపారు.

అంబోతనపై పదవీ పిమర్శ

హిందీ వ్యతిరేకంగా మద్రాసులో జరుగుతున్న ఆందోళనకు అర్థం లేదని పార్లమెంటు సభ్యుడు శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ అభిప్రాయపడ్డారు. ఆటువంటివారే శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ ఆరోపించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ వర్గాల కొట్లాట

లక్నో, ఫిబ్రవరి 1 సంయుక్త సోషలిస్టు పార్టీలో ప్రజా సోషలిస్టు వర్గానికి, సోషలిస్టు వర్గానికి మధ్య కొట్లాట జరిగింది. సోషలిస్టు వర్గంవారు కొందరు సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యాలయంలో జొరబడి కొన్ని పత్రాలు తీసుకు వెళ్ళే ప్రయత్నంలో ఉండగా ఈ కొట్లాట జరిగింది.

ఇదివరకటి ప్రజాసోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనే ప్రస్తుతం సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యాలయం ఉన్నది.

గలభా మొదలయిన వెంటనే పోలీసులు అక్కడికి చేరి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

—:o:—

ఎస్. ఎస్. పి. అధ్యక్షుడుగా జోషి ఎన్నిక

వారణాసి, ఫిబ్రవరి 1 : నేటి రాత్రి ఇక్కడ జరిగిన సంయుక్త సోషలిస్టు పార్టీ ముగింపు సమావేశంలో శ్రీ యస్. యం. జోషి తిరిగి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

ఆయన పేరును ప్రధాన కార్యదర్శి శ్రీ రాజనారాయణ్ ప్రతిపాదించగా శ్రీ మధు లిమయే బలపరచారు.

ఒక ప్రధాన కార్యదర్శిని నియమించవలసినదనీ, జాతీయ వర్గానికి 23 సభ్యులను నియమించవలసినదనీ అధ్యక్షునకు అధికారం ఇచ్చారు.

—:o:—

శ్రీ పైడోంగ అధ్యయనం

సగలదోపిడి

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 1 : ఈ లోపున చుక్క పీకటి వుండగా ఇక్కడ ఒకాయన ఒక బందరు లోని పిటీపెద్దిక్ వెళ్ళి, లోపల గొళ్ళెం పెట్టుకుంటూ వుండగా, ముఖానికి గుడ్డ కట్టుకున్న ఒక వ్యక్తి తలుపు నెట్టి లోపల ప్రవేశించి ఆమె గొంతు పట్టుకొని—అరుస్తే చంపుతానని భయపెట్టి, వెండలోని పుస్తెల గొలుసు, నల పూసల గొలుసు, వెండి టుట్టెలు వగైరాలు 13 తవరాలు బంగారపు నగలు తీసుకొని పారిపోయాడు పోలీసు రిపోర్టు ఇచ్చారు. దర్యాప్తు జరుగుతూ వుంది (స్వ.వి)

—:o:—

మంత్రుల పర్యటన కార్యక్రమాలు

రాష్ట్ర కార్మిక, రవాణా మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ఈ 6వ తేదీన ఇక్కడ నుంచి విమానంలో మద్రాసుకు బయలుదేరి వెళతారు. 7, 8 తేదీలలో ఆయన రవాణా, తదితర విషయాలపై మద్రాసు మంత్రులతోనూ, అధికారులతోనూ సంప్రదింపులు జరిపి, 9వ తేదీన ఇక్కడకు తిరిగి వస్తారు.

* * *

ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ ఎం. అర్. లక్ష్మయ్య ఈ 10వ తేదీన ఇక్కడ నుంచి పీలేరువెళ్లి బయలుదేరి వెళతారు. 11 వ తేదీన తిరిగి వస్తారు.

* *

కందాయతేశాఖ మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఈ 11వ తేదీన ఇక్కడ నుంచి రాయచోటికి బయలుదేరి వెళ్లి 14వ తేదీన తిరిగి వస్తారు.



"దీనబంధు" శ్రీ వేమూరి కూర్మయ్య షష్టిపూర్తి ఉత్సవం సందర్భంలో తీసిన చిత్రం : ఆయన తోపాటు ఆయన సతీమణి శ్రీమతి శ్యామలాంబగారు కూడా వున్నారు

వ్యవసాయోత్పత్తికి మైనర్ ఇరిగేషన్ పథకాల ఉపయోగం

జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

చిన్ననీటి వనరులకు పూర్తి ప్రోత్సాహాన్ని ఇవ్వాలనీ, దీనికి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అవసరమనీ, ప్రణాళికా సంఘం అభిప్రాయపడింది. నీటి పారుదల సౌకర్యాలను పూర్తిగా పరిశీలించి చిన్ననీటి వనరుల పథకాల రచన సాగాలనీ, చిన్ననీటి వనరులవల్ల వ్యవసాయోత్పత్తి పెరగడానికి వీలయ్యే చర్యలను తీసుకోవాలని కూడా ఈ కమిటీ సూచించింది.

ప్రణాళికాసంఘం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వచ్చేమార్చి — ఏప్రిల్ నెలలలో నాలుగవ ప్రణాళికవ్యవసాయ పథకాల చర్చ జరుగుతుంది.

ఈ విషయాన్ని ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ తర్లోక్‌సింగ్ నేడు జరిగిన జాతీయాభివృద్ధి మండలి వ్యవసాయ, నీటిపారుదల సంఘ సమావేశంలో మాదించారు.

ప్రణాళికాంతానికి వ్యవసాయంలో 5% అభివృద్ధిని సాధించేందుకు వీలుగా ఈ పథకాలను రూపొందించాలని ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా పేర్కొన్నారు.

ప్రణాళికలోని మొదటి అర్థభాగాన్ని అమలు చేయడంద్వారా తగిన వనరులను పెంపొందించాలనీ, దాని ఫలితంగా రెండవ భాగాన్ని అమలుచేయడానికి మరో వేయికోట్ల రూపాయలను సేకరించాలనీ ఆయన అన్నారు.

ఈ సమావేశానికి కేంద్ర ఆహార, వ్యవసాయ, సమాజాభివృద్ధి, సహకారం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, ప్రణాళికల మంత్రులు, మధ్యప్రదేశ్, మైసూరు, బీహారు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వ్యవసాయం, నీటిపారుదల మంత్రులు కూడా హాజరయ్యారు.

రాష్ట్రాలలో, వ్యవసాయాభివృద్ధి, భూసార పరిరక్షణ, మేలుజాతి, విత్తనాల పంపిణీ, రైతులకు ఆర్థిక సహాయం— విషయాలపై నొక్కి చెప్పడం జరిగింది.

ఒక హెచ్చరికలో కావలసిన నీటి పారుదలను, ముందుగా చర్యలు తీసుకుని, పూర్తిగా కల్పించాలని, ఆ నీటిపారుదల సౌకర్యాలు పూర్తిగా వినియోగించు బడ్డాయో లేదో పరిశీలించాలనీ కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

బావుల త్రవ్వకం, చెరువుల మరమ్మత్తులను విస్తృతంగా నిర్వహించాలని కూడా ఈ కమిటీ అభిప్రాయపడింది.

చిన్నచిన్న కమతాల ఆస్తులను గ్రామ పంచాయితీలు అన్నీ అవసరాలను శ్రద్ధగలవు.

గొట్టపు బావుల త్రవ్వకం విషయంలో ముందుగా, తగిన పరిశోధనలన్నీ ఉన్నాయో లేవో చూడవలసిన సూచించి జరిగింది.

వ్యవసాయరంగంలో పరిశోధన సంస్థల కార్యక్రమాలను విస్తృత పరచాలని, పరిశోధనలు జరిపే వారికి, విస్తరణాధికారులకు మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొల్పవలసిన వ్యవహారాలను ఈ కమిటీ ఆలోచించింది.

మార్చి 5, 6 తేదీలలో ఈ కమిటీ తిరిగి సమావేశ మవుతుంది.

కుంభమేళాలో పవిత్ర స్నానాలు

20 లక్షల మందికి పైగా

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 1 : త్రివేణి సంగమం పుణ్య తీర్థంలో దేశం నలుమూలల నుంచి వచ్చిన సుమారు 20 లక్షలమంది యాత్రికులు నేడు పవిత్ర స్నానాలు చేశారు. ఈ రోజు మౌని అమావాస్య. కుంభమేళా పర్వదినాలలో ఈ రోజే ముఖ్యంగా పవిత్ర స్నానాలు చేసే దినం.

చలిలో అర్ధరాత్రినుండీ యాత్రికులు ఈ స్నానాలు మొదలుపెట్టారు.

చారిత్రాత్మకమైన అక్బర్ కోటనుండి సంగమం వరకు గల స్నానఘట్టాన్ని నీటితో పూర్తిగా నింపివేశారు.

సుమారు 1500 పడవలు యాత్రికులను సంగమం వరకు తీసుకొనిపోవటానికి ఉపయోగించారు.

యాత్రికులను అదుపులో ఉంచటానికై 3500 మంది పోలీసులు, 200 మంది ఆశ్విక దళమూ, 4150 మంది సదులలో పనిచేసే పోలీసులూ, సాంఘిక సంస్థల కార్యకర్తలూ వెయ్యిమంది పనిచేశారు.

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్ మొదట స్నానాలు చేసిన వారిలో ఒకరు.

ఈ సంవత్సరం సాధువులు కుంభమేళాను పాటించటంలేదు.

శంకరాచార్య పరంపరా పూరేగింపుకు లక్షలాది ప్రజలు తిలకించారు.

ఈ ఉత్సవాల కారణంగా యాచకుల అదృష్టం పండిందనే చెప్పవచ్చు. ఉత్సవానికి వచ్చిన లక్షలాది ప్రజలు యాచకులకు డబ్బులూ, తిండి గింజలూ విరివిగా దానం చేశారు. కొందరు వీరికి దుప్పట్లు, మొదలయినవి దానంచేశారు.

"ప్రజోపయోగంకాని విజ్ఞానం వినాశకరం"

ప్రధాని శాస్త్రి హెచ్చరిక : అణ్వాస్త్ర నిషేధానికి ఉద్యమం ప్రారంభించమని శాస్త్రజ్ఞులకు ఉద్బోధ

(తిరువనంతపురం, ఫిబ్రవరి 1 :

మానవాళి సౌభాగ్యానికి శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించకపోతే, అది మానవ వినాశనానికి దారి తీయగలదని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు హెచ్చరించారు.

ప్రజలకు శాంతియుత ఉత్తమ జీవితాన్ని ప్రసాదించేందుకే శాస్త్రవిజ్ఞానం మొత్తం ఉపయోగపడాలని లయోలా త్రివేండ్రం ఇంజనీరింగు కళాశాల రజతోత్సవాలను ప్రారంభిస్తూ నేడు పేర్కొన్నారు.

శ్రీ శాస్త్రి ఇక్కడకు 8 మైళ్ల దూరంలో గల కులశేఖర్ కళాశాలలో ఇంజనీరింగు ప్రయోగశాలకుకూడ శంకుస్థాపన చేశారు.

ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న శాస్త్ర విజ్ఞానమంతా అణ్వస్త్రాల ఉత్పత్తి వినియోగానికే అయితే, శాస్త్రవిజ్ఞానపు ముఖ్య లక్ష్యాలనే విస్మరించటం అవుతుంది. ఇకపై జరిగే అణ్వస్త్రాల ఉత్పత్తి, తీవ్రతర పరిస్థితికి దారితీస్తుంది. కనుక శక్తివంతమైన అణ్వస్త్ర రాజ్యాలూ, జక్కరాజ్యసమితి, ఈ సమస్యను సునిశితంగా పరిశీలించి అణ్వస్త్రాల విస్తరణను ఆపివేయాలి" అని ఆయన ఉద్ఘాటించారు.

అణ్వస్త్రాలను ఉత్పత్తిచేసుకుని నిల్వచేసుకొనటం మానవ వినాశానికే దారితీయగలదు. కనుకనే భారతదేశం ఈ రంగంలో పోటీ పడటంలేదు. "మానవ వినాశకరమైన అణుబాంబులను మేము తయారు చేయము" అని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

మానవాళి వినాశనానికే శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించటం నిలువనవసరంగా కోరుతూ ఒక ఉద్యమం ప్రారంభించాలని ఆయన శాస్త్రజ్ఞులను కోరారు.

ఈ సిద్ధాంతాన్ని భారత శాస్త్రజ్ఞులూ, ఇంజనీర్లు సంపూర్ణముగా బలపరుస్తారని తాను నమ్ముతున్నానని ఆయన అన్నారు.

ప్రపంచంలో కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతూ మరికొన్ని అభివృద్ధి చెందకుండా ప్రస్తుతం కొనసాగుతున్న ఈ హెచ్చు తగ్గులు శాస్త్రవిజ్ఞానం ద్వారా రూపుమాపి అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేటట్లు కృషిచేయాలని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

దేశంలో లభ్యమవుతున్న పుడి నిలువులలో శాస్త్రజ్ఞుల సూక్ష్మ పరిశోధనలు జరిపి తక్కువ ఖర్చుతో రసరత్నాల మిశ్రమాలను ఉత్పత్తిచేసే విధం కనుగొనాలని ఆయన అన్నారు.

ఇక్కడ నిర్మించబడుతున్న ఇంజనీరింగు కళాశాల 70 ఎకరాల స్థలంలో 60 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడుతోంది.

ఈ కళాశాలలో, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, టెలీ కమ్యూనికేషన్స్, ఆర్కిటెక్చరల్ విభాగాలపై పరిశోధన జరుపుతారు. ఈ కోర్సులు 5 సం.లు కాల పరిమితి కలిగి ఉంటాయి. శాస్త్రవిజ్ఞానంలో 3 సం.లకోర్సు నిర్వహించి పట్టాలు ప్రదానం చేస్తారు. యోగ్యతా పత్రాలున్నవారికి ఎ. ఎం. ఐ. ఇ పరీక్షకు సిద్ధమయ్యేందుకు తరగతులనుకూడా ప్రారంభిస్తారుట.

ఇక్కడ విద్య నభ్యసిస్తున్నవారంతమంది స్త్రీలు దేశంలో మరే ఇంజనీరింగు కళాశాలలోనూ చదవటంలేదు. ఇక్కడ మొత్తం 147 మంది స్త్రీలు చదువుతున్నారు.

వియత్నాంకు జాన్సన్ సలహాదారు ప్రయాణం

వాషింగ్టన్, ఫిబ్రవరి 2:

అధ్యక్షుడు జాన్సన్ తన సలహాదారుగా పిభారు సలహాదారైన శ్రీ మరియ్ జార్జి బుండీని సైగాన్ పంపుతున్నట్లు ఆయన తెలియజేశారు. శ్రీ బుండీ సైగాన్ వెళ్ళి అక్కడ పరిస్థితిని అధ్యయనం చేసి తిరిగి వస్తారని తెలియజేశారు.

సైగాన్ లో ప్రజా తంత్ర జరుగుతున్న మార్పుల జ్ఞాపకార్థం శ్రీ బుండీ శ్రీమాన్ అధ్యక్షుడు తమ సైగాన్ పర్యటనను కైటో హౌస్ ప్రకటించింది.

అంతేకాదు. శ్రీ బుండీ సైగాన్ పయనాలు సరించి అమెరికా అధ్యక్షులు జాతీయ భద్రతకు మిత్రతకు అధ్యక్షుడు సమీక్షించిన సంప్రదింపులలో పరిశీలించారని తెలుస్తోంది.

కచ్చే వారంతానికి శ్రీ బుండీ తిరిగి వాషింగ్టన్‌కు వచ్చేస్తాడు. ఆయన జాతీయ భద్రతా వ్యవహారాలలో సలహాలు ఇచ్చేందుకు అధ్యక్షుడికి కొనసాగుతుండటం కు నియమితులైన వారిలో.

కింగ్ అరెస్టు

సెల్మా, (అలబామా) : ఫిబ్రవరి 1 : నోబుల్ శాంతి బహుమానాన్ని అందుకున్న నీగ్రో నాయకుడు శ్రీ మార్టిన్ కింగ్ లూథర్‌తో సహా 300 మంది నీగ్రోలను అరెస్టు చేశారు.

వోటర్లుగా నమోదు చేసుకొనే స్వేచ్ఛకై జరుగుతున్న ఆందోళనకు శ్రీ లూథర్‌కింగ్ నాయకత్వం వహించి ప్రదర్శనలు చేస్తున్నారు.

"ప్రజోపయోగంకాని విజ్ఞానం వినాశకరం"

ప్రధాని శాస్త్రి హెచ్చరిక : అణ్వాస్త్ర నిషేధానికి ఉద్యమం ప్రారంభించమని శాస్త్రజ్ఞులకు ఉద్బోధ

(తిరువనంతపురం, ఫిబ్రవరి 1 :

మానవాళి సౌభాగ్యానికి శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించకపోతే, అది మానవ వినాశనానికి దారి తీయగలదని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు హెచ్చరించారు.

ప్రజలకు శాంతియుత ఉత్తమ జీవితాన్ని ప్రసాదించేందుకే శాస్త్రవిజ్ఞానం మొత్తం ఉపయోగపడాలని లయోలా త్రివేండ్రం ఇంజనీరింగు కళాశాల రజతోత్సవాలను ప్రారంభిస్తూ నేడు పేర్కొన్నారు.

శ్రీ శాస్త్రి ఇక్కడకు 8 మైళ్ల దూరంలో గల కులశేఖర్ కళాశాలలో ఇంజనీరింగు ప్రయోగశాలకుకూడ శంకుస్థాపన చేశారు.

ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న శాస్త్ర విజ్ఞానమంతా అణ్వస్త్రాల ఉత్పత్తి వినియోగానికే అయితే, శాస్త్రవిజ్ఞాన ముఖ్య లక్ష్యాలనే విస్మరించటం అవుతుంది. ఇకపై జరిగే అణ్వస్త్రాల ఉత్పత్తి, తీవ్రతర పరిస్థితికి దారితీస్తుంది. కనుక శక్తివంతమైన అణ్వస్త్ర రాజ్యాలూ, జక్కరాజ్యసమితి, ఈ సమస్యను సునిశితంగా పరిశీలించి అణ్వస్త్రాల విస్తరణను ఆపివేయాలి" అని ఆయన ఉద్ఘాటించారు.

అణ్వస్త్రాలను ఉత్పత్తిచేసుకుని నిల్వచేసుకొనటం మానవ వినాశానికే దారితీయగలదు. కనుకనే భారతదేశం ఈ రంగంలో పోటీ పడటంలేదు. "మానవ వినాశకరమైన అణుబాంబులను మేము తయారు చేయము" అని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

మానవాళి వినాశనానికే శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించటం నిలువనవసరంగా కోరుతూ ఒక ఉద్యమం ప్రారంభించాలని ఆయన శాస్త్రజ్ఞులను కోరారు.

ఈ సిద్ధాంతాన్ని భారత శాస్త్రజ్ఞులూ, ఇంజనీర్లు సంపూర్ణముగా బలపరుస్తారని తాను నమ్ముతున్నానని ఆయన అన్నారు.

ప్రపంచంలో కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతూ మరికొన్ని అభివృద్ధి చెందకుండా ప్రస్తుతం కొనసాగుతున్న ఈ హెచ్చు తగ్గులు శాస్త్రవిజ్ఞానం ద్వారా రూపుమాపి అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేటట్లు కృషిచేయాలని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

దేశంలో లభ్యమవుతున్న పుడి నిలువులలో శాస్త్రజ్ఞుల సూక్ష్మ పరిశోధనలు జరిపి తక్కువ ఖర్చుతో రసరత్నాల మిశ్రమాలను ఉత్పత్తిచేసే విధం కనుగొనాలని ఆయన అన్నారు.

ఇక్కడ నిర్మించబడుతున్న ఇంజనీరింగు కళాశాల 70 ఎకరాల స్థలంలో 60 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడుతోంది.

ఈ కళాశాలలో, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, టెలీ కమ్యూనికేషన్స్, ఆర్కిటెక్చరల్ విభాగాలపై పరిశోధన జరుపుతారు. ఈ కోర్సులు 5 సం.లు కాల పరిమితి కలిగి ఉంటాయి. శాస్త్రవిజ్ఞానంలో 3 సం.లకోర్సు నిర్వహించి పట్టాలు ప్రదానం చేస్తారు. యోగ్యతా పత్రాలున్నవారికి ఎ. ఎం. ఐ. ఇ పరీక్షకు సిద్ధమయ్యేందుకు తరగతులనుకూడా ప్రారంభిస్తారుట.

ఇక్కడ విద్య నభ్యసిస్తున్నవారంతమంది స్త్రీలు దేశంలో మరే ఇంజనీరింగు కళాశాలలోనూ చదవటంలేదు. ఇక్కడ మొత్తం 147 మంది స్త్రీలు చదువుతున్నారు.

వినోద యాత్రికులకు సౌకర్యాల కల్పన

ప్రభుత్వ రంగంలో రెండు సంస్థలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : భారత్‌లో పెరుగుతున్న యాత్రికుల రద్దీకి అనుగుణంగా, యాత్రికులకు తగు సౌకర్యాలు కల్పించే నిమిత్తం ప్రభుత్వరంగంలో రెండు సంస్థలు నెలకొల్పుతున్నట్టు నే డిక్కడ ప్రకటించబడింది.

వీటిలో ఒక సంస్థ యాత్రికుల సౌకర్యార్థం అదనంగా హోటల్స్ అవసరమైన చోట హోటల్స్‌ను నిర్మిస్తుంది.

మరొకసంస్థ రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పిస్తూ, విదేశీ యాత్రికులకు దిగుమతి వస్తువులను విక్రయించే దుకాణాలను ఏర్పాటు చేస్తుంది.

రవాణాశాఖమంత్రి శ్రీ రాజబహదూర్ నేడు పత్రికలవారితో మాట్లాడుతూ, విదేశీ యాత్రికులకు రవాణా సౌకర్యాలు, వసతి సౌకర్యాలు కల్పించడంలో ఈ సంస్థలు తోడ్పడగలవని, ప్రయివేటు హోటల్స్‌ను దెబ్బతీసే ప్రశ్న లేదని చెప్పారు.

రవాణా, వినోదం, షాపింగ్, వినోద కార్యక్రమాలు కూడుకున్న యాత్ర సదుపాయాలు దేశంలో వాటివన్ని లేవని, కొన్నిచోట్ల హోటలు కూడా జరుగుతున్నవని, ఫిర్యాదులు వచ్చినట్లు శ్రీ రాజబహదూర్ చెప్పారు.

"ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సవరించడానికి, వ్యాపార పద్ధతిలో యాత్రికులకు సదుపాయాలు కలుగజేయడానికి మేము రంగంలో ప్రవేశించాలని మా కోరిక." అన్నారాయన.

యాత్రికులని సాలకు హోటళ్లను నిర్మించడానికి, కొన్ని ప్రముఖ అంతర్జాతీయ హోటళ్లతో సంభాషణలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు.

రాబోయే 3 సంవత్సరాలలో 13 ప్రదేశాలలో 2,200 గదులను నిర్మించాలని ప్రతిపాదించబడిందని ఆయన వెల్లడించారు. బొంబాయి, కలకత్తా, జైపూరు, హైదరాబాద్, ఢిల్లీ, మద్రాసు, మధుర, జిమ్‌కార్బెట్‌పార్కు, భువనేశ్వర్, ఆగ్రా, హైదరాబాద్, మనాలి, వారణాసి, కోనార్క్‌లలో ఈ గదులను నిర్మిస్తారు.

ఇప్పటికే ఏర్పాటుచేయబడిన భారత యాత్ర హోటల్ కార్పొరేషన్‌కు నాలుగు కోట్ల రూపాయల పెట్టుబడి ఉంటుంది. దీనికితోడు ప్రభుత్వసుండి ఈ కార్పొరేషన్‌కు నాలుగు కోట్ల రూపాయలు అప్పు క్రింద లభిస్తాయి. ఈ కార్పొరేషన్ నిర్మించే హోటలును నిర్వహించేందుకు ఎవరైన హోటలు వాళ్లకు ఇస్తారు. లేదా కార్పొరేషన్ ఆ హోటలును నిర్వహించవచ్చు. ఒక నెలలోపల నెలకొల్పబడుతున్న భారతీయ యాత్రా కార్పొరేషన్‌లో భాగంగా ఒక ట్రాన్స్‌పోర్టు సంస్థ కూడా ఉంటుంది.

ఈ ట్రాన్సుపోర్టు భాగానికి పెట్టుబడి 19 లక్షల రూపాయలు. అప్పులుగా 19 లక్షల రూపాయలు లభిస్తాయి. ఈ విభాగం ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు తదితర నగరాలలో యాత్రా టాక్సీలను నడుపుతుంది.

ఈ భారత యాత్రా కార్పొరేషన్‌కు 50 లక్షల రూపాయలు పెట్టుబడిగా ఉంటుంది.

30 లక్షల రూపాయలలో ఒక టూరిస్టు ట్రాన్స్‌పోర్టు అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయడమైందని ఈ డబ్బును ప్రైవేటు టూరిస్టు టాక్సీలవారికి కార్లు కొనుక్కోవడానికి అప్పుగా ఇస్తారని శ్రీ రాజబహదూర్ వెల్లడించారు.

అమెరికానుండి ప్రభుత్వం 50 డాడ్జ్ కార్వేడ్ ఎయిర్ కండిషన్డు కార్లను దిగుమతి చేసుకుంటోంది. వీటిలో చాలావాటిని భారత యాత్ర ట్రాన్సుపోర్టు సంస్థవారికి టూరిస్టు టాక్సీలుగా ఉపయోగించేందుకు ఇస్తారు. మిగతా వాటిని ప్రైవేటు టూరిస్టులవారికి పంచుతారు.

విమాన యానంలోకూడా సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌వారు అలోచిస్తున్నారు.

అమెరికా సాయంపట్ల సుకర్ణో నిర్లక్ష్యం

వాషింగ్టన్, ఫిబ్రవరి 1 :

'నువ్వూ నీసాయం పోయి 'ఏ గంగలో దూకినా' సరే వాటికి ఏరలున్నంత కాలం మా కొద్దు పొమ్మంటామా' అని ఇండోనీషియా అధినేత సుకర్ణో ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పాడు.

అమెరికా అంతటా చూపించేటందుకు సుకర్ణోతో ఒక టెలివిజన్ యింటర్వ్యూ చేశారు.

—:o:—

విశ్వవిద్యాలయాలలో సాంకేతిక విద్యకు ప్రాముఖ్యత

వారణాసి, జనవరి 31 : మాధ్యమిక, ఉన్నత స్థాయిలలో మన విద్యా విధానంలో మార్పులు తేవటం ఎంతో ముఖ్యమని అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా. సి. పి. రామస్వామి అయ్యర్ నేడు అన్నారు.

ఉద్యోగాన్ని సంపాయించుకొనటానికే విశ్వవిద్యాలయపు పట్టా ఉపకరిస్తుందనే ఒక సాంప్రదాయ భావం వున్నందు వల్లనే విద్యా రంగంలో ఇప్పుడున్న నిస్పృహకు కారణమని ఆయన అన్నారు.

కేవలం ఉన్నత విద్యాభ్యాసానికే విశ్వవిద్యాలయాలు తోడ్పడే రోజులు గతించినవి. దేశంలో అనేక సాంకేతిక శాస్త్ర బోధనా సంస్థలున్నాయి. ఈ సాంకేతిక శాస్త్రాన్ని మొదట్లో తీరుబడి వేళల్లో అభ్యసించే విధంగా పరిగణించేవారు. ఇప్పుడది విశ్వ విద్యాలయపు స్థాయిని చేరుకొన్నది అని డా॥ అయ్యర్ అన్నారు.

"విశ్వ విద్యాలయపు విద్య పునర్వ్యవస్థీకరణ" అనే విషయమై ఆయన ప్రసంగించారు. బెనారస్ హిందూ విశ

గుంటూరు పంచాంగం

శ్రీ క్రోధి సంవత్సరం మాఘ శుద్ధ పంచమి బుధవారం తిథి: రా 11-42; నక్షత్రం: ఉ. 6-53; వర్జ్యం: ప. 2-37 మొదలు 4-20 వరకు.

1965 సం॥ ఫిబ్రవరి 4 గురువారం తిథి: రా. 12-40; నక్షత్రం: ఉ॥8.37; వర్జ్యం: ప. 3-32 మొదలు 5-3 వరకు.

ఆంధ్రపత్రిక

ఒక్కుటేయని యునరించిన
వరవర యుత్సవము తన సంబంధుపకగు దా
పొరులకు నవి సేయుటకి
కలయుటము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ మాఘ శుద్ధ పంచమి బుధవారం

అధికార భాష

హిందీని అధికార భాషగా హిందీ భాషేతర రాష్ట్రాలపై విధించే విషయంలో జాగ్రత్త అవసరమని ఇటీవల బెంగుళూరు నుంచి నలుగురు నాయకులు ఒక హెచ్చరిక చేశారు. ఇందులో తొందరపాటు తగదని తొందరపడితే దేశ ఐక్యమత్యానికి భంగం వాటిల్ల వచ్చునని కూడ వారు భావిస్తున్నారు. వారు అన్న మాటలలో అసత్య మేమీ లేదు. అయితే ఇక్కడ ఒకటే ప్రశ్న వస్తున్నది. ఈ విషయంలో దాదాపు కాలంగా తగాదాలు నడుస్తున్నవి. ఇంత కాలంగా ఈ నాయకులు ఏమి చేశారు? నెహ్రూ ఇంగ్లీషుకు సహభాషా ప్రతిపత్తి కల్పించిన మాట నిజమే అయినా హిందీకే అయిన ప్రాధాన్యం ఇచ్చారు. ఎప్పుడో ఒకప్పుడు హిందీచేత దేశాన్ని ఆక్రమింప చేయాలన్న అభిప్రాయం నెహ్రూ అలోచనలో కూడ నిభృతమై వుంది. అది కాని పక్షంలో ఆయన తాను జీవించివున్న కాలంలో నే రాజ్యాంగంలో ఆ విధంగా ఆయన చేయగలడు. ఇప్పుడు బెంగుళూరులో హిందీ విషయమై తొందరపాటు తగదన్న నాయకులు కూడ ఇదే ధోరణిలో ఘాట్టాడివున్నారు

నిజానికి హిందీకి అధికార భాష కాగల అర్హత లేదా? ఇదే జాతీయ భాషకాగల అర్హత గాని వున్నాయో లేవో ఆలోచించినవారు ఈ నాయకులలో అట్టేమంది కనిపించడం లేదు. హిందీని రాష్ట్రభాష చేయాలని మహాత్మాగాంధీ అన్నారనే కారణాలను చెప్పడంకూడ కొందరికి పరిహాసాస్పదం అయితే మహాత్మాగాంధీ కాలంలో హిందీ ప్రాంతం వ్యాప్తి ఎంత? అఖరికి ఆయనకూడ తన హరిజన పత్రికను హిందీతో పాటు ఇంగ్లీషులోకూడ ప్రచురించుకోవలసిన అవసరం ఏర్పడింది నే విషయాన్ని వీరు గమనించడం లేదు. పైగా ఆ రోజులలో హిందీని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి జరిగిన కృషి రాజకీయ సంబంధమైనదే గాని, దేశంలోని ఇతర పరిస్థితులను సమీక్షించి చేసిన పని కాదు. హిందీవల్ల దేశంలో జాతీయ భావం అభివృద్ధి చెందిందని వాదించేవారు ఎవరైనా వుంటే వారు ఒకసారి ఆత్మపరీక్ష చేసుకోవలసి వుంటుంది. భారత దేశంలో జాతీయ భావ అభ్యుదయానికిగాని, సర్వ విజ్ఞాన ఖనిని ప్రపంచంలో నూతన సత్రతిత్రులను, కొత్త ఉద్యమాలను తెచ్చిపెట్టడంలోగాని ఇంగ్లీషు వహించిన పాత్ర దేశంలో ఏ ఇతర భాష వహించలేదు. అందుకు కారణం ఆ భాషలకు తగిన తాహతు లేకపోవడమనుకోవడం పేరుగా చెప్పవలసిన పని లేదు. ఇప్పుడుకూడ ఈ పరిస్థితిలో మార్పు ఏమీ లేదు అందువల్ల హిందీని అసలు అధికారభాషగా ప్రకటించవలసిన అగత్యమే లేదనిపించదు.

హిందీ భాషా రాష్ట్రాలలో హిందీ అధికార భాషగా వుండాలంటే అది ఎవరికి తరం! తక్కిన భాషా రాష్ట్రాలలో అయా రాష్ట్రాలమాతృభాషలు అధికారభాషలుగా వుండివచ్చు. పోతే వస్తున్న చిక్కంతా హిందీని కేంద్ర భాష చేయడం దగ్గరే వస్తున్నది. ఆ భాషకు కేంద్ర భాష కాగల తాహతు లేనప్పుడు ఇంగ్లీషు స్థానాన్ని అక్రమించుకోగల అర్హతను నిలిపి ఆ భాష ఇంకా సంపాదించుకొన్నప్పుడు, హిందీ భాషేతర రాష్ట్రాల ప్రజలు ఆ భాషను తమపై విధించడానికి వ్యతిరేకిస్తున్నప్పుడు - అనుసరించదగిన మార్గ మేమిటి? హిందీని హిందీ రాష్ట్రాలలో వుంచడం కేంద్రంలో ఇంగ్లీషును కొనసాగించడం కన్నా వేరే మార్గం వున్నదా? హిందీ భాషేతరులు హిందీ బాగా నేర్చుకోవడానికి ఇంగ్లీషు వుంటుందన్న వాదం వినిపిస్తున్నందువల్ల ఈ భాష సమస్య మరింత జటిలమై పోతున్నది. దేశంలో సమైక్య సాధనకు విచ్ఛిత్తి తెచ్చేదిగా పరిణమిస్తున్నదేగాని హిందీ భాషా వాదులు అన్నట్లే ఆ యా సమస్యలు కాదన్నారుకుతరువాతవారిపద్ధతి హిందీని దేశంమీద రుద్దడానికి పూనిక వహించారు. రాజకీయంగా ఉత్తర దేశంలో వారికి బలం వున్నందున కేంద్రంలో అధికారంలో ఉన్నవారుకూడా వారిని కాదనలేక ఇంగ్లీషును వదలితే దేశం ఛిన్నాభిన్నం అయిపోతుంది గనుక, ఆ ఇంగ్లీషుకు సహ అధికారభాషా స్థాన మైనా కిల్పించారు.

ఇదీ ఇంగ్లీషు హిందీ విషయంలో ఉన్న అంతరార్థం ఇది దేశ క్షేమాన్ని, భద్రతను సూచించాలి, రాజకీయ ప్రయోజనంకోసం చేసినట్టిది. అందుకే ఇది విపరీతాలకు దారితీసింది.

ఈ భాష విషయంలో భారత దేశం అమెరికానుచూచి ఏమి చేయడమో నిర్ణయించుకోవడం మంచిది. అమెరికాలో కూడా బహుళ భాషలవారు జాతుల ప్రజలు ప్రవేశించారు. కాని అంతా ఇంగ్లీషుకే అధికార భాషగా, దేశ భాషగా గుర్తించారు. అందువల్ల కేంద్రాధిపతులు హిందీ రాష్ట్రాలవారు ఆ సంగతి గ్రహించాలి దేశంలో ఇప్పుడు ఏది ప్రధానం? హిందీ భాషా? దేశం చిన్నాభిన్నం కాకుండా ఐకమత్యంగా ఉండటమా? ఇక్కడ భాషా దురభిమానాలు లేకుండా ఆలోచన చేయవలసి ఉంది. అ విధంగా ఆలోచిస్తే భాషమీద మమకారం కాక దేశం సమగ్రమైన ఇంగ్లీషును అధికార భాషగా ఉంచినందున దేశానికి అపకారా లేవీ లేకపోగా దేశం సర్వతోముఖాభివృద్ధి అవడానికి ఇంగ్లీషు మరింత దోహదకారి కాగలదని విశదం అవుతుంది, ఇట్టి ఏర్పాటుకు ఉచితజ్ఞులైన నాయకులందరూ కృషి చేయాలి"

ఆఫ్రికాలో అశాంతి

ఆఫ్రికా ఖండాన్ని ఇటీవలే స్వాతంత్ర్యం సంపాదించి వి. కాని స్వతంత్రం వచ్చిన కొద్దిరోజులలోనే ఆ జనులు అల్లరులు నిత్యం తులు చాలాచోట్ల జరుగుతూ వస్తున్నవి. ఏదేశానికాదేశ లోపల ఒక తెగకు చెందిన ప్రజలకూ మరొక తెగకు చెందిన ప్రజలకూ ఏదో కారణం చేత ఘర్షణలు జరుగుతున్నవి. ఇటీవలే ఇలాంటి అశాంతి జరుగుతున్న సంఘటనలు పత్రికలవారికంగా ఉంటున్నవి. కాంగోలోను, నైజీరియాలోను, ఈ తరహా దేశాలలోను అశాంతిగా ఒకతెగ ప్రజలు మరొక తెగవారిని [illegible] చేశారు. ఇటీవలే ఇలాంటి అశాంతి ప్రజలు తమ దేశాలు స్వాతంత్ర్యం పొందిన తరువాత ఏర్పడినవి. ఇవి ఆఫ్రికా దేశాలు. ఆఫ్రికా ఖండంలో ఇటీవలే స్వాతంత్ర్యం పొందిన దేశాలు అనేకం. ఈ దేశాలు ఇప్పుడు ఒకదాని తరువాత ఒకటి ఇలా అశాంతి పాలవుతున్నవి. ఇవి ఆఫ్రికా దేశాలు. ఆఫ్రికా ఖండంలో ఇటీవల స్వాతంత్ర్యం పొందిన దేశాలు అనేకం. ఈ దేశాల

చైనా అణ్వస్త్ర ప్రమాదంనుంచి ఆసియా దేశాలకు రక్షణ అవసరం

బ్రిటిష్ ప్రధాని విల్సన్ హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 2—

"చైనా అణ్వస్త్రాలను తయారుచేయడంతో ఆసియాలోని యితర దేశాలకు అణ్వస్త్రాలనుంచి రక్షణ అవసరం. లేదా ఆ దేశాలు అణ్వాయుధాల తయారీకి పూనుకోవాల్సి వుంటుంది. అలా జరిగితే అది ప్రపంచయుద్ధానికే దారితీయడం తథ్యం" అని బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ హెచ్చరించారు

చైనా మన్పు వున్న రంగా దేశంలో ఒకవేళ శాంతి ఆసియా ఇతర దేశములు అణుబాంబులను కలిగి ఉండటానికే సంభవిస్తే ప్రపంచ యుద్ధము తప్పనిసరి కావచ్చును అని శ్రీ విల్సన్ హెచ్చరించారు

శ్రీ విల్సన్ లేబర్‌పార్టీ ప్రధానిగా తన పరిపాలనలో 100 దినములు గడచిన సందర్భములో ఒక టెలివిజను ఇంటర్వ్యూలో ప్రసంగించుచూ, పై హెచ్చరికను చేశారు.

సూయజ్‌కు తూర్పుగా స్థానరం కల్పించి ఉంచనున్న బ్రిటిషు దేశపు 'ఎ— బాంబర్' విమాన దళం వారివద్ద అణుబాంబులను కూడా ఉంచుతారా ? అని వారిని అడుగగా, ఆ ప్రశ్నకు బ్రిటిష్ ప్రధాన మంత్రి నేరుగా సమాధానం చెప్పక మాట తప్పించిరి. కాని ఇట్లు చెప్పిరి. "మాకు ఇప్పుడు, సూయజ్ తూర్పు ప్రాంతాన పరిస్థితులు కొత్త రకంగా ఎదుర్కొన వలసినట్లు ఆగుపిస్తున్నాయి."

"ఏతే మన అణుబలం ప్రపంచంలో మనం నిర్వహించే పాత్ర మీద ఆధారపడి ఉంటుందేగాని ఇలా ఎలోపాలో వాటిని విస్తరించుటవలన గాదు" అని అన్నారు శ్రీ హెరల్డ్ విల్సన్.

"మనం ఆలోచించి చూస్తే అణ్వస్త్రములేని భారత్‌వంటి దేశాలున్నాయి. వాటికి కొంత రక్షణ అవసరం. లేదా ఇండియా పాకిస్తాన్ ఇంకా అట్టి తదితర ఆసియా దేశాలు ముఖ్యంగా చీలైనంత త్వరలో ఇండోనేషియా, మధ్యప్రాచ్యాలు అణ్వస్త్ర దేశాలుగా మారిపోతాయి."

'ఇదే జరిగితే ప్రపంచ అణ్వస్త్ర సంగ్రామం తప్పదు."

"అందుచేతనే బ్రిటిషు ప్రభుత్వము కామన్వెల్తులోని మిత్రదేశము లన్నింటితోను అమెరికాతోను ఎంతయో సహకరించుచూ, అట్టి సహకారమునకు ప్రాధాన్యతను ఇచ్చుచున్నది వీటి సహకారముతో చైనా అణు ప్రమాదానికి వ్యతిరేకముగా అట్టి నిత్తువు పెదుర్కొనగల ఒక 'శక్తి' అవసరమన్నది ముఖ్యమైన" అన్నారు శ్రీ విల్సన్.

"మిత్ర రాజ్యాల సమిష్టి అణుశక్తి ప్రతిపత్తి" గురించి బ్రిటన్ చేసిన ప్రతిపాదనను ప్రస్తావించినప్పుడు శ్రీ విల్సన్ బహుముఖ అణుశక్తుల వల్ల అణ్వాయుధ విస్తరణ కూడా జరుగుతుందన్నది గ్రహించాలని హెచ్చరించారు

"అణ్వాయుధాలు అవిలేని దేశాలకు ఇవ్వాలి అనే ప్రతిపాదనకు మనం పూర్తిగా వ్యతిరేకం' అని స్పష్టంగా ప్రకటించారు శ్రీ విల్సన్.

వలస సమస్య

కామన్వెల్త్ దేశాల నుంచి బ్రిటన్‌వలస వచ్చేవారి సమస్యను ప్రస్తావించినప్పుడు బ్రిటన్‌కామన్వెల్త్ దేశాలతోనూ విషయాన్ని ఒక ఒడంబడిక చేసుకోవాలి అనే మాటకు కట్టుబడి ఉన్నది అని చెప్పారు.

లేబర్ ఉప ఎన్నికలో గోర్డన్‌వాకర్ కొట్టివిని తాను తన పార్టీ తొలి నూరు రోజుల పరిపాలనకు ముడిపెట్టుకుని దానిని కాదనడనే అనే ఉద్దేశంతో ఎంత మాత్రమూ బాధ పడలేదు అన్నారాయన.

"అయితే అది నిరాశకరమైన సంగతి. బహుశా కొన్ని స్థానికమైన ప్రాబల్యాల వలలో జరిగిందేమో'.

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో తన ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను పునః జాతీయం చేయడానికే ఉద్దేశించిందన్ శ్రీ విల్సన్ ఈ సందర్భంలో చెప్పారు.

అతివాద కమ్యూనిస్టు ప్రముఖుని అరెస్టు

కేరళ ఎన్నికల నామినేషన్ పత్రాల దాఖలు సమయంలో

ఎర్నాకులం, ఫిబ్రవరి 2: అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. గంగాధరన్‌ను దేశ రక్షణ నిబంధనల ప్రకారం నేడు అరెస్టు చేశారు.

కేరళ శాసన సభ పట్టు రూతి నియోజక వర్గంనుండి పోటీ చేసే నిమిత్తం పట్టిల దాఖలు అధికారి కార్యాలయంలో అభ్యర్థిత్వ పత్రాలను దాఖలు చేయడానికి వచ్చిన సందర్భంలో పోలీసులు శ్రీ గంగాధరన్‌ను అరెస్టు చేశారు.

అభ్యర్థిత్వ పత్రాలను దాఖలు చేసి, రాజ్యాంగం పట్ల భక్తి విశ్వాసాలను ప్రకటిస్తూ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం అరెస్టులు పోలీసులు అరెస్టు చేశారు.

"హిందీ అధికారభాష రాజ్యాంగ విహితమే"

భయమనవసరమని భావేహితవు

వార్ధా, ఫిబ్రవరి 1 : దేశంలో అభివృద్ధి చెందుతున్న ఒక ముఖ్య ప్రాంతమైన తమిళనాడు హిందీని అధికారభాషగా ప్రకటించినంత మాత్రాన తమ భవిష్యత్తుపై ఆందోళన చెందటం తమకు బాధ కలిగించిందని ఆచార్య వినోబాభావే అన్నారు.

"హిందీని అధికార భాషగా ప్రకటించటంలో కేంద్ర ప్రభుత్వం ఎట్టి తప్పు చేయలేదు" అని ఆయన ప్రకటించారు. రాజ్యాంగ రీత్యా అవసరమైన దేదో కేంద్రం చేసిందని ఆయన ప్రకటించారు.

"హిందీ అధికార భాషగావటం వలన ప్రాంతీయ భాషల పురోభివృద్ధికి ఎటువంటి ఆటంకమూ కలుగదు. అవసరమైనంత వరకు ఇంగ్లీషు ఉపయోగంలో ఉంటూనే ఉంటుంది. ఇంగ్లీషును వ్యతిరేకించటం కోసరం హిందీని అధికార భాషగా చేయలేదు. దీనివలన హిందీ రానివారికి ఉద్యోగాలు లభించటంలో ఎట్టి ఆటంకమూ ఉండదు" అని ఆయన ప్రకటించారు.

శాంతియుతంగా ఇప్పుడున్న భేదాభిప్రాయాలు తొలగిపోగలవని శ్రీ భావే ఆశాభావం ప్రకటించారు.

ఒట్టావా, ఫిబ్రవరి 2 : శ్రీమతి ఇందిరా గాంధి తమ కెనెడా అధికార పర్యట నార్థం శుక్రవారం నిన్న చేరుకున్నారు. కెనెడా ప్రసార శాఖామంత్రి ఇతర ప్రముఖులు స్వాగతం ఇచ్చారు.

బీహారు బడ్జెటు

రు 4.29 కోట్లు లోటు

పాట్నా, ఫిబ్రవరి 2 : 1965 – 66 సంవత్సరానికి బీహారు రాష్ట్రంలో రు 4 29 కోట్ల లోటు బడ్జెటును రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ కె. బి సాహే ప్రవేశపెట్టారు. 1965–66 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం రు. 233.69 కోట్లుగానూ, ఖర్చు 237.98 కోట్లుగానూ అయి ఉంటుందనా నేశారు

ఈ బడ్జెట్టులో కొత్త పన్నులు ప్రతిపాదనలు లేవు.

రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సాహే శాసనమండలిలో ఆర్థిక సహాయ మంత్రి ఈ బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెట్టారు.

ఈ లోటు ఇంకా పెరగనచ్చునని శ్రీ సాహే సూచించారు. స్పష్టంగా కనబడే కొన్ని ఖర్చులను ఈ బడ్జెటులో చేర్చక పోవటమే ఇందుకు కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ ఖర్చులవలన లోట 9.18 కోట్లకు పెరుగుతుందని ఆయన ప్రకటించారు.

పారిస్, ఫిబ్రవరి 2 : తొలిసారిగా భారత్ పాక్‌లో పర్యటనార్థం వస్తున్న ఫ్రాన్స్ ప్రధాని శ్రీ పాంపిడూ వచ్చే గురువారం ఇక్కడ నించి బయలుదేరుతారు.

శ్రీ పాంపిడూ మాడ్రోజులు పాకిస్తాన్‌లో ఉన్న తరువాత ఫిబ్రవరి 8న భారత్‌కు తమ అధికార పర్యటనార్థం వస్తారు.

జనవరి 29 న తేదీ న్యూఢిల్లీలో భారత ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని నేపాల్ విదేశాంమంత్రి శ్రీ కీర్తి నిధిబిష్ట్ కలుసుకున్నారు.

ఒరిస్సా నూతన మంత్రివర్గ వ్యవహారం

శాసనసభ పార్టీనుంచే నాయకుని ఎన్నిక

బయటినుంచి ఎవరినీ తీసుకు రారాదని అధిష్ఠానవరం అభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) భువనేశ్వరి, ఫిబ్రవరి 2—

ఒరిస్సా శాసనసభ కాంగ్రెసుపార్టీ సభ్యులలోనుంచే ఒకరిని శ్రీ బిరేన్‌మిత్రా స్థానే నూతన నాయకుడుగా ఎన్నుకోవడం మంచిదని బయటినుంచి ఎవరినీ తీసుకోరాదని, అధిష్ఠాన వర్గం అభిప్రాయపడుతోంది

పార్టీ అగ్రనాయకులైన శ్రీయుతులు బిజూపట్నాయక్, మిత్రా, నీలమణి క్షత్రే, సదాశివ త్రిపాఠి ప్రస్తుతం గౌడవలలో చిక్కుకున్నందు వల్ల, బయటనుంచి మరొక నాయకుణ్ణి తీసుకు రావాలన్న ప్రతిపాదనకు రాజకీయ వర్గాలవారు విముఖంగా ఉన్నారు. పార్టి సభ్యులలోనే ఒకరిని నూతన నాయకుడుగా ఎన్నుకోవాలని అధిష్ఠాన వర్గం కూడా అభిప్రాయ పడుతున్నట్టు తెలిసింది.

ఒరిస్సా అంతరంగిక శాఖామంత్రి శ్రీ నీలమణి రవుత్‌రే, రెవిన్యూ మంత్రి శ్రీ సదాశివ త్రిపాఠిలపై వచ్చిన ఆరోపణల గూర్చి కేంద్రమంత్రివర్గం సమగ్రంగా వివరాలను పరిశీలించేందుకు కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు త్వరలోసమావేశం కాగలదని అనుకుంటున్నారు.

ఈ ఇద్దరు మంత్రులమీద వచ్చిన ఆరోపణలు పార్లమెంటు బోర్డు పరిశీలనలో తేలిపోగలవనీ, అప్పుడు శాసనసభపార్టీ నూతన నాయకుని ఎన్నికకు తగు అవకాశం ఏర్పడగలదనీ మంత్రిమండలి వర్గాలవారు ఆశిస్తున్నారు.

బిరేన్‌మిత్రా రాజీనామా

ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రా తమ మంత్రిమండలి రాజీనామా చ్చారు. గవర్నర్ డా. ఖోసా నిన్న ఢిల్లీ వెళ్లినందువల్ల ఆ రాజీనామా పత్రాన్ని ఒక ప్రత్యేక దూతద్వారా విమానంలో పంపినట్టు తెలిసింది. శ్రీ మిత్రా ఈ రాజీనామా విషయాన్ని పార్టీ కార్యదర్శి శ్రీ పి. మహంతికికూడా తెలియజేశారు

మంత్రివర్గంలో మార్పు వీలైనంతవరకు త్వరలో జరగాలన్న అధిష్ఠానవర్గం అభిప్రాయమే తుట్టతుదకు నెగ్గినదని ఈ ఆకస్మిక పరిణామాన్నిబట్టి తెలుస్తోంది.

శాసనసభ కాంగ్రెసుపార్టీలో 85 మంది సభ్యులు మద్దతు ఉన్నప్పటికీ, బిరేన్‌మిత్రా మంత్రివర్గం రాజీనామాచేయడానికి ప్రతిపక్షాలు రాష్ట్రపతిక సమర్పించిన విజ్ఞాపనపత్రమే కారణమని అధికారులు అంటున్నా, మంత్రివర్గాన్ని పడగొట్టేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాన్ని కొందరు తిరుగుబాటు కాంగ్రెస్‌వాదులు బలపరచటమే ఇందుకు చాలా వరకూ కారణమని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ మిత్రా ఈనాటికి ప్రజలలో పలుకుబడిగల నాయకుడే. 1961 మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ అఖండ విజయాని సాధించిన అనంతరం ఏర్పడిన బిజూపట్నాయక్ మంత్రివర్గం వారవ్యయం స్వీకరించిన శ్రీమిత్రా మంత్రివర్గం 16 నెలలపాటు పరిపాలన కొనసాగించింది. ప్రజాభిమానం మూగొన్న నాయకులు పిలిగా పరిపాలనా దక్షుడు కాకపోవడంలేదని ఈ 16 మాసాలలో తేలిపోయింది. గత సెప్టెంబరు మాసంలో విద్యార్థులు ఒరిస్సా శాసనసభమీద దాడి జరిపి పరిమిలా, తమ పదవికి రాజీనామా చేసేందుకు అనుమతించవలసిందని కోరుతూ శ్రీ మిత్రా ప్రధానమంత్రికి వ్రాసిన లేఖలో ఈ విషయం అంగీకరించారు.

ఇప్పుడు శ్రీ మిత్రా పార్టీ కార్యదర్శి శ్రీ మహంతికి అందజేసిన తమ రాజీనామా పత్రంలో నూతన నాయకుణ్ణి ఎన్నుకునేందుకు శాసనసభపార్టీని సమావేశపరచవలసిందని కోరారు.

రోడ్డు రవాణా

(1 వ పేజీ తరువాయి)

శ్రీ పల్లారి బసవరాజు స్వాగతం చెప్పారు. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి రవాణా సమస్యను గూర్చి ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా చెప్పారు: అఖిల భారత రోడ్డు రవాణా వ్యవస్థల సమావేశానికి వచ్చిన మీ కందరికీ మా హృదయపూర్వక స్వాగతం ఇస్తున్నాము బస్సులను జాతీయం చేయడంలో ప్రభుత్వ ఉద్దేశం ప్రజలకు అధిక సౌకర్యాలు కలుగ చేయడమే. న్యాయంగా ఈ వ్యవస్థలకు వచ్చే లాభాలు గిట్టుబాటు అయ్యేట్లు చూడాలి. ప్రజలకు క్షేమమైన, సుఖమైన ప్రయాణం జరిగేటట్లు చూడాలి. బస్సులను జాతీయం చేయాలా లేదా అని వివాదం పడేరోజులు పోయాయి.

ప్రభుత్వ ఆస్తి పట్ల నిర్లక్ష్యం

"అయితే ప్రభుత్వానికి, ప్రజకు సంబంధించిన ఆస్తి అంటే అది ఎవరికీచెందని ఆస్తిగా చూడడం సంభవిస్తోంది. ఆ భావాన్ని నిర్మూలించాలి. వీటిపై సరియైన అజమాయిషీ కల్పించి, ఇదొక ధర్మ ఆస్తిగా చూచుకోవాలి. ఉద్యోగులకు, ప్రజలకుకూడా అట్టి మనోభావం కలగాలి. ఇప్పటికన్నా నూటికి ఏభై వంతుల శ్రద్ధను మనం వ్యక్తం చేసినా ఈ వ్యవస్థ చక్కగా నడచి ప్రజల మనస్సులో ఇట్టి వ్యవస్థ వల్ల ప్రయోజనాలు సుబోధకం కాగలవు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టే స్థితులు కల్పించరాదు. ప్రభుత్వానికీ, ప్రజకు సంబంధించిన ఆస్తులను భద్రంగా చూచుకొని రక్షించుకోవాలి.

"ఈ ఏడాది ఈ వ్యవస్థను సుస్థిరం చేయడానికి, రస్తాలు బాగుపడడానికి, రవాణా సౌకర్యాలు, ప్రయాణ సౌకర్యాలు బాగుపడడానికి ఇంతకు పూర్వంకన్నా గట్టి కృషి జరగాలి. రస్తాలను చక్కగా ఉంచవలసిన అగత్యం గూర్చి కేంద్ర మంత్రి చెప్పి ఉన్నారు. భారతదేశం ప్రణాళికా పథంలో అభ్యుదయ మార్గాన పోతుంది. ప్రస్తుతం ఉన్న స్థితిలో ప్రజకు సౌఖ్యం లేకుండా సుఖకరంగా ప్రయాణంచేసే మార్గాలు ఆలోచించాలి. ఏ శాఖలోగాని పరిశోధన అనేది అవసరం. పరిశోధన, జరగనిదే ఏ శాఖలోగాని, వ్యవస్థలోగాని ప్రగతి అనేది సాధ్యపడదు:

"కార్పొరేషన్‌ను మనం ఏర్పాటు చేసినప్పుడు అది స్వతంత్రంగా వ్యవహరించవలె నన్నది మన ఆశయం. పైనుంచి నడుపకుండా, నిత్యపరిపాలనలో జోక్యం లేకుండా వ్యవహరించాలని అనుకున్నాం. అయితే బస్సు ఒక అర్ధ గంట ఆలస్యం అయినా, బస్సుకండక్టరు అమర్యాదకరంగా ప్రవర్తించినా, ఏ విధమైన అసౌకర్యం వచ్చినా శాసనసభలో ప్రజాప్రతినిధులు రవాణా మంత్రిని దుయ్యబడుతున్నారు. వ్యవస్థ ఏర్పాటుచేసి, జోక్యం చేసుకోకుండావుంటూంటే తిట్లు మటుకు వారికి దక్కడం జరుగుతోంది. ఈ పరిస్థితిని రవాణా వ్యవస్థ ఉద్యోగులు పరిశీలించాలి. ప్రభుత్వానికీ, కార్పొరేషన్‌కు మధ్య జోక్యం అనేది, ఎప్పుడు అనేది చెప్పడం అంత సులభంకాదు. కార్పొరేషన్ ఇట్టి పరిస్థితిలో తమ బాధ్యతను గుర్తించాలి. తాము చేసే పనులకు మరొకరిని విమర్శలకు బాధ్యులను చేస్తున్నామని వారుగుర్తించాలి. ఈవిషయంలో మంచి సంప్రదాయాలు, పరవడులు ఏర్పాటు కావాలి. నిత్య పరిపాలనలో జోక్యం చేసుకోవాలని ప్రభుత్వం ఏమీ కోరడంలేదు. అయితే ఈ రవాణా మనకు నడపేపోట మనకే గుత్త వ్యవస్థ ఉన్నదనే మాట్లాడ్డాన్ని కూడా గ్రహించండి అందువల్ల ప్రజలకు వచ్చే ఇక్కట్లుకు వాస్తవంగా ప్రభుత్వాన్నే నిందిస్తారు. మా రాష్ట్రానికి సంబంధించినంతవరకు ప్రస్తుత వ్యవస్థలో ఉన్న దొసగులతొలగించడానికి కృత నిశ్చయమై ఉన్నాం. ప్రయివేటు ఆపరేటర్లకన్నా ప్రభుత్వం బాగా నడుపుతుందనే భావాన్ని ప్రజలకు కలిగించాలి.

"కేంద్రమంత్రి మన రాష్ట్ర అభ్యుదయం ప్రణాళికలయందు మంచి శ్రద్ధ చూపిస్తున్నారు. వారు చూపించిన శ్రద్ధవల్లనే విశాఖ పట్టంలో మెరైన్ డీసెల్ ఫ్యాక్టరీ మనకు తథ్యం కాగలదన్నది తేలిపోయింది. ప్రణాళికా రచనలో మీ సమాలోచనలు, తీర్మానాలు రవాణా శాఖకు అధిక కేటాయింపులు వచ్చేట్లు ఉండాలి.

ఆంధ్రలో నాల్గొవంతు బస్సులునిరుపయోగం

(1 వ పేజీ తరువాయి)

కాలంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కార మార్గాలను మీరు ఆలోచించాలి. పట్టణ రవాణా అభివృద్ధి కేంద్ర విభాగం ఏర్పాటు గూర్చి మీరు ఆలోచించాలి. బస్సుల జాతీయం చేయడం అనేది నిర్ణయమైపోయిన విధానం. దానిని సుస్థిరం చేసే మార్గాలు మీరు పరిశీలించాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సమావేశ సందర్భంలో చేసిన ఏర్పాట్లకు నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను."

గురుమూర్తి ప్రసంగం

రాష్ట్ర కార్మిక రవాణా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రసంగిస్తూ, ఆధునిక ప్రపంచంలో రస్తాల, రవాణా సౌకర్యాల అభివృద్ధిపైనే మానవ ప్రగతి ఆధారపడి ఉన్నదన్నారు.

ఆయన ఇంకా ఇట్లా చెప్పారు: "బస్సులను జాతీయం చేసినందువల్ల ప్రజలకు ఎక్కువ లాభాలు ఉన్నాయి. రోడ్డు ఇంజనీరింగు, రస్తాలు అభివృద్ధి పొందాలి. బస్సులు, బస్సుల భాగాలు, యంత్ర పరికరాలు ఉత్పత్తి పెరగాలి. దానికి తగిన ఆర్థిక వనరు ఉండాలి. ఉన్న రస్తాలు చక్కగా ఉండేటట్లు చూడాలి. కొత్త రస్తాలు పడాలి. అప్పుడు ప్రయాణ సౌకర్యాలు విస్తృతమై, ప్రజలకు సుఖరమైన ప్రయాణం లభిస్తుంది. రస్తాల అభివృద్ధికి రు. 590 కోట్లు కేటాయించాలి. మూడవ ప్రణాళికలో రు 430 కోట్లు మాత్రమే కేటాయించారు. ఆంధ్రలో రస్తాలు చెడు స్థితిలో లోపభూయిష్టంగా ఉన్నాయి. వాటిని బాగుచేయాలి.

రాష్ట్రాలకు సహాయంచేయడానికి కేంద్రంలో ప్రత్యేక రోడ్డు అభివృద్ధిని ఏర్పరచాలి. ప్రయివేట్ ఆపరేటర్లు పెద్ద ధరలు పెట్టి బస్సులు కొంటారు. ఆ ధరకు ప్రభుత్వం కొనలేదు. అత్యవసర పరిస్థితిలో మీ సంఘం బస్సుల భాగాల సరఫరా చేసే స్థితికి రావాలి. విదేశాల నుంచి తెప్పించినాని, ఉత్పత్తిచేసినాని పాటు పడాలి."

"ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 25 బస్సులు పనికిరాని స్థితిలో పడ్డాయి. ఎంత బాగు చేద్దామని ప్రయత్నించినా అంత ఫలితం ఉండడంలేదు. ఇప్పుడు కర్మాగారంలో బాగుచేయడానికి ఉన్న అవకాశాలు చాలవు మద్రాసులో టి. వి. ఎస్. వారి బస్సులు చూసి, ప్రజలు గడియారాలు సరిదిద్దుకొంటారని వింటాం హైదరాబాద్‌లో బస్సులను మొదట జాతీయం చేశారు. ప్రయాణ సౌకర్యాలు బాగుపడ్డాయి వాటిని ఇంకా బాగుచేయాలి మద్రాసులో వారివలె సమర్థత ప్రమాణాలకు మనం రావాలి.

"ఆంధ్రలో 20 జిల్లాలలోను 12 జిల్లాలలో బస్సులు జాతీయం చేయబడినవి వాటి లోపాలకు సమాధానం నేను శాసన సభలో చెప్పుకోవాలి. ఆ వ్యవస్థ తీర్మానాలకు నేను మటుకు బాధ్యుడను కాదు. రవాణా శాఖ విధి రణ చేయవచ్చు. అది గత జలసేతు బంధములో కొన్ని సాంప్రదాయాలను ఏర్పరచాలని సలహా ఇచ్చారు. వాటివల్ల ప్రభుత్వానికి రోడ్డు రవాణా వ్యవస్థకు హెచ్చు సహాయ్య సహకారం లభించగలవని ఆశిస్తున్నాను

ఇరుగు రాష్ట్రాలతో కొత్త మార్గాలపై చర్చ

"మా రాష్ట్రంలో రవాణాశాఖ నిధులు సడలించబడినవి. సమగ్రమైన శాసనము చేశాం. మద్రాసు, మైసూరు ముప్పుగు ఇరుగు పొరుగు రాష్ట్రాలతో కొత్త మార్గాలను నిర్వహించడానికి సంప్రదింపులు జరుగుతున్నాయి. ఒకే చోట పన్ను విధించే పద్ధతి ఇరుగుపొరుగు రాష్ట్రాలతో ఒప్పందాలు కుదిరినవి. అయితే అందులో సర్చార్జీ చేర్చబడలేదు. ప్రజలకు అధికార సౌకర్యాలు కలుగచేయాలనే మాట మాత్రం మనం విస్మరించరాదు."

"రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ బసవరాజు సమావేశానికి వచ్చిన ప్రతినిధులకు స్వాగతం ఇస్తూ పదేళ్ల క్రితం హైదరాబాదులో బస్సులను జాతీయం చేసినప్పటి నుంచి నేటివరకు పరిస్థితిని సమీక్షిస్తూ ఇలా అన్నారు:

"ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు పెంచి చేయాలి. బస్సులను సమర్థవంతగా ఒక క్రమపద్ధతిన నడపాలి. లాభకరమైన బస్సులను సృష్టించాలి. ప్రజలు పెట్టుకున్న ఆశలను మనం ఫలింపజేయాలి. వ్యయం తగ్గించాలి, సామర్థ్యం పెరగాలి. కార్మికుల సంక్షేమాలు వృద్ధిచేయాలి. కొరతలు నివారించడానికి సంఘం తోడ్పడాలి. ప్రభుత్వం బస్సులను జాతీయం చేయడం సమస్యలు వ్యవస్థ స్థాపన చేయడమే. ఈ వ్యవస్థను సఫలం చేయడంపైన మన కర్తవ్యం ఆధారపడి ఉంది."

(ఉచితము) ఉచితము

తెల్లమచ్చలు

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధం 'SOMRAJI' తెల్లమచ్చలను కొద్ది రోజులలో తొలగించును. (ప్రజలకు మేలుకోసం) టుకై 1000 రోగులకు ఉచితంగా ఇవ్వబడును. వెంటనే వ్రాయండి

Punjab Ayurved Bhavan (B)
P. O. Katri Sarai (Delhi)

సమితికి బకాయిపడ్డ దేశాల సమస్య మరోవారంవాయిదా

'పన్నుత్వాల పొడగింపులేదని' ఉథాంట్

సమితి, ఫిబ్రవరి 2

"బాకీలు చెల్లించని దేశాల విషయంలో ఆటో యిటో తేల్చుకోవడం యిప్పట్లో అంత మంచిదిగాదని ప్రతినిధులు అనుకోవడంవల్ల మళ్లీ సోమవారానికి సమితి వాయిదా పడ్డది.

సమితికి బకాయి చెల్లించని రాజ్యాలకు ఓటు చేసే హక్కు ఉంచాలా ? అక్కర్లేదా అనే విషయం నిర్ణయం సమితి సర్వ సభ్య సమావేశంలో తీసుకు రాగలదనుకున్న ప్రమాదాన్ని ఎదుర్కోడానికి సభ్య దేశాలు చాలా వరకు సిద్ధంగా లేనందున ఆ చర్చ నిరవధికంగా వాయిదా పడిపోయింది.

సమితి మళ్లీ సోమవారందాకా వాయిదా పడ్డది. ఈలోగా సభ్యులు సమితిని వేధిస్తున్న 'భుక్తి' లాంటి విత్తావసర సమస్యల గురించి అంతరంగికగా చర్చించుకో గలవీలుంటుందని భావిస్తున్నారు.

నిన్న 15 నిముషాలు మాత్రం సమితి సమావేశం అయింది.

మళ్లీ వారం సమావేశం అయినప్పటికీ ఎక్కువ కాలవ్యవధితో సమితి సర్వసభ్య సమావేశం మళ్లీ వాయిదా పడగలదని నిష్కర్షీయ వరాలు అనుకుంటున్నారు. కేవలం సమితి ఆర్థిక సంక్షోభం పట్టనే గాక ఇతర శాంతి స్థాపక కార్యకలాపాల గురించి కూడా అర్థవంతమైన సంప్రదింపులు జరుగవలెననే ఈ నిరంగా చేయవచ్చునట.

శ్రీ ఉథాంట్ సమితి ఆర్థిక సంక్షోభం గురించి మరోసారి నిన్న విజ్ఞప్తి చేశారు. ఇందువల్ల సమితి భవిష్యత్తులో శాంతి సాధక కార్యక్రమాలను నిర్వహించలేకపోవడమనే మాట ఆటుంచి, అది ప్రపంచంలో దాని పలుకుబడినే కోల్పోవచ్చునన్నారు శ్రీ ఉథాంట్. కాంగో, మధ్య ప్రాచ్యాలలో శాంతిభద్రతలకై సమితి చేసిన ఖర్చుల తాలూకు పద్దులను రష్యా, మరికొన్ని ఇతర దేశాలు ఇవ్వక పోవడం, అలాగే ఫ్రాన్స్ కాంగో పద్దు ఇవ్వకపోవడం ఇవే సమితి ఆర్థిక సంక్షోభానికి కారణాలు.

తాను, అధ్యక్షుడు శ్రీ సాకీ కూడా భవిష్యత్తులో ఏంచేయాలి అనే విషయం పట్ల అంధర్నీ ఒక కోవకు తేవాలనే ప్రయత్నం చేశామని, శ్రీ ఉథాంట్ అన్నారు.

బొంబాయి సెంట్రల్ వద్ద రైలు ప్రమాదం

బొంబాయి, ఫిబ్రవరి 2 : బొంబాయిలోని "చర్చిగేట్" స్టేషను వైపు వెళ్ళే ఒక రైలు చివరి ఆరు పెట్టెలు పట్టాలు బొంబాయి సెంట్రల్ స్టేషను సమీపంలో తప్పటం వలనరాక పోలకు ఆటంకం కలిగింది.

రైల్వే అధికారుల ప్రకటనలో ఎటి ప్రాణ నష్టం లేదని తెలుస్తోంది.

కాలికట్, ఫిబ్రవరి 2 : ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ ఉదయం రైలులో ఇక్కడికి వచ్చారు.

భారత - రష్యాల స్నేహానుబంధం

భవిష్యత్తులో మరింత దృఢం కాగలదని రాష్ట్రపతి రాధాకృష్ణన్ సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : "రానున్న సంవత్సరాలలో భారత–రష్యాల ఆర్థిక సహకారం మరింత పెరిగి, రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు దృఢం కాగలవు" అని భారత రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ నిన్న భారత–సోవియట్ ఆర్థిక సహకార దినోత్సవానికి ఒక సందేశం పంపుతూ, అందులో చెప్పారు.

గత దశాబ్దంలో సోవియట్ సహకారం "భారత పారిశ్రామికీకరణంలో, ప్రముఖమైన, కఠినమైన పాత్రను నిర్వహించింది."

సహకార ఒప్పందం మీద 1955 లో సంతకాలు జరిగాయి. భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పే విషయంలో ఈ ఒప్పందం మీద సంతకాలు జరిగాయి.

ఇటీవల బోకారో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పే విషయంలో ఈ రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం "మరొక విశిష్టమైన అభివృద్ధి" అని డా. రాధాకృష్ణన్ అభివర్ణించారు.

భారీ పరిశ్రమలు, చమురును వెలువలికి తీయడం, చమురును శుద్ధి పరచడం, మందుల తయారీలలో రష్యా సహకారాన్ని రాష్ట్రపతి పొగిడారు.

రష్యా సహకారంతో నెలకొల్పబడిన చాలా సంస్థలు రెండు దేశాల్లో మైత్రికి గుర్తులని కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ ఎస్. నంజప్పరెడ్డి తమ సందేశంలో పేర్కొన్నారు.

ఈ సంస్థలలో [illegible]

హిందీకి వ్యతిరేకంగా

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థుల సమ్మె ప్రదర్శనలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

తిరుపతి, ఫిబ్రవరి 2: హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కళాశాల విద్యార్థులు అందరూ నేడు సమ్మె చేశారు. ఇవాళ విద్యార్థులు కాని, విద్యార్థినులు కాని ఎవరూ క్లాసులకు వెళ్ళలేదు.

యూనివర్సిటీ కళాశాల విద్యార్థులందరూ హిందీని ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, అట్టలు పుచ్చుకుని వీధులలో పూరేగింపులు జరిపారు. వీరు ఇతర విద్యా సంస్థల ముందుకు కూడా వెళ్లారు.

పుర వీధు లన్నింటి మీద హిందీకి వ్యతిరేకంగా నినాదాలు వ్రాయబడ్డాయి.

—:o:—

ఎర్నాకుళం జిల్లాలో కమ్యూనిస్టు వర్గాల ఒప్పందం

ఎర్నాకులం, ఫిబ్రవరి 2:—

ఎర్నాకుళం జిల్లాలో రానున్న ఎన్నికలలో వివిధ వర్గాలతో కమ్యూనిస్టులలోని రెండు వర్గాలవారు పోటీ పడడం, తత్ఫలితంగా వోట్లు చీల్చుకోవడం నివారించాలని జిల్లా సాయిలో వారు అంగీకారం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం రీత్యా ఆ జిల్లాలోని పాలుగు [illegible]

కేరళ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

ఖరారు అయినట్లే: కామరాజ్ ప్రకటన

కాలికట్, ఫిబ్రవరి 2: క



న్యూఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 29న విజయ్‌చౌక్‌లో సైనికదళాల వాద్య బృంద విన్యాసాలు జరిపినప్పటి దృశ్యం

అంతః కలహాలుమాని ఆర్థిక స్వేచ్ఛకు కృషి చేయాలని శ్రీ గజేంద్రగాడ్కర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:

అంతః కలహాలు మాని ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడం కోసం ఐక్యంగా కృషి చేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగాడ్కర్ నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థంలేదు. "మనం ఇందుకోసం శ్రమించాలి" అని శ్రీ గాడ్కర్ అన్నారు.

"ఏదైనా మనలను విడదీస్తుంటే దానిని అణగద్రొక్కి, మనలను సంఘటిత పరిచే దానిని అభివృద్ధి పొందించాలి" అని "ప్రజా స్వామ్యం— న్యాయశాస్త్ర విధానం". అనే విషయం మీద మొదటి ఉపన్యాసాన్ని ఇస్తూ శ్రీ గజేంద్రగాడ్కర్ అన్నారు.

ఈ ఉపన్యాసాలను లాలా లజపత్‌రాయ్ శతవార్షిక జయంతి సందర్భంలో ఒక భాగంగా పీపుల్ సొసైటీ సర్వెంట్స్ ఏర్పాటు చేశారు.

లాలా లజపతిరాయ్ ఎప్పుడూ తీర్మానాలను ఆమోదించడం, వివాదాలలో నమ్మకం వహించలేదు. లక్ష్యాన్ని సాధించడానికి ఆయన కృషి చేయడంలోను, త్యాగాలు చేయడంలోను నమ్మకం నూపారు. ప్రజలు ఆయన అడుగు జాడలలో నడవాలని ఆయన ఉద్బోధించారు.

ప్రతి వ్యక్తి, ఏ మతానికి, భాషకు, నమ్మకానికి, రాష్ట్రానికి చెందినప్పటికీ, తాను భారతీయుడినని భావించాలి. ఈతేడా లేకుండా దేశం ముందుకు పయనించాలి.

మేధావులు ప్రజలకు బోధించినట్లయితే ప్రజలు దేశం ఎదుట తమకున్న విధులను హక్కులను తెలుసుకుంటారు. ప్రజా విజ్ఞానం ప్రజాస్వామ్యంలో ముఖ్యమైనది. అది నాలుగో స్తంభం వంటిదని శ్రీ గజేంద్ర గాడ్కర్ అన్నారు.

భారత్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజాసంస్థలు అవినీతి ప్రభావాల నుండి దూరంగా ఉంచి ప్రజాస్వామ్య లక్షణాలను పరిరక్షించవలసి తన ఉపన్యాసాన్నిస్తూ సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. హిదాయతుల్లా అన్నారు.

ప్రజల గమ్యాలు చేతులలో ఉంచుకున్న వారి మధ్య క్రమశిక్షణ ఉండి, వారి చర్యలు ప్రజల పరీక్షకు ఎదురుగా ఉంచబడితేనే ప్రజా స్వామ్యం జీవిస్తుందని ఆయన అన్నారు.

నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం కూడా ఉండాలని శ్రీ హిదాయతుల్లా అన్నారు.

ఎక్కువ ప్రతిపక్షాలున్నట్లయితే ఎదురుగా ప్రతిపక్షమే లేని ఒక గట్టి పార్టీ ఉన్నట్లుగానే పరిస్థితి ఉంటుంది. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్తూండే పార్టీలు లేని ప్రజా స్వామ్యం కేవలం ఊహలోనే ఉంటుందనీ ఆయన అన్నారు.

అధికారం కేంద్రీకృతం కావడం ప్రజా స్వామ్యానికి ప్రమాదకరం. మరొక ప్రమాదం సమీపిస్తుంటే, ప్రజా సంక్షేమానికి అనువరం కాని పథకాల కోసం ఎగబ్రాకడం. ఏదీ బాగా లేనప్పుడు అంతా బాగా ఉందని కళ్ళు మూసుకుని కూర్చోటం అంత ప్రమాదకరమయినది మరేదీలేదు.

ఎక్కువగా పుస్తకాలలో ఉన్నట్లయితే ప్రాముఖ్యత ఇచ్చి నిజాన్ని తెలుసుకోక పోవడం మరొక ప్రమాదం. ప్రజా స్వామ్యానికి మరొక ప్రమాదం దేశంలో ధర్మం ఉండడం, క్రమబద్ధతలో సంపద పొందడం— అని ఆయన అన్నారు.

భారత దేశంలో ప్రజలు ఎన్నికలలో పాల్గొని, సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పడం వల్ల ప్రాతినిధ్య ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని భారత్ పూర్తిగా అర్థం చేసుకుందని వారు బుజువు చేశారు.

అణ్వస్త్ర నిషేధానికి అధిక ప్రాముఖ్యత

న్యూఢిల్లీ, జనవరి 31 : అణ్వస్త్ర నిషేధానికై ప్రపంచ దేశాల మహాసభను ఏర్పాటు చేయాలని, సమితి సంస్థల ప్రపంచ మండలి సభ సూచించింది. అంతర్జాతీయ శాంతికి రక్షణ ఏర్పాటు చేసే ఇటువంటి సమావేశం సమితి ఛత్రంలో జరగాలని సూచించటం జరిగింది.

ఇట్టి సమావేశంలో పాల్గొనటానికి ప్రపంచ దేశాలన్నింటినీ ఆహ్వానించాలనీ, అణ్వస్త్ర నిషేధానికి ఇది ఒక చక్కని మార్గదర్శి కాగలదనీ ఒక తీర్మానం చేశారు.

40 దేశాల నుండి 150 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశం వారం రోజుల పాటు జరిగింది. అణ్వస్త్ర నిషేధానికి అనువుగా ఆయా దేశాలలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగాలనీ, ఈ చర్చలలో ఆయా దేశాలు పాల్గొని లక్ష్య సాధనకై సత్వర కృషి జరిగేటట్లుగా చూడాలనీ ఈ సమావేశంలో ప్రసంగించిన వారు కోరారు.

శివరాత్రికి శ్రీశైలమహాక్షేత్రాన్ని దర్శించండి!

శ్రీ గంగా పార్వతీ శ్రమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాన్ని కన్నులారా తిలకించి జన్మ ధన్యం చేసుకోండి!

సర్వశ్రీ చాంద్రమాన క్రోధినామ సంవత్సర మాఘ బహుళ 13 శనివారం 1—3—1965 నాటికి శ్రీశైల మహాక్షేత్రమున శివరాత్రి ఉత్సవము దివ్యముగా జరుగు సన్నాహములు జరుగుచున్నవి. సాయంహ్నమున కళ్యాణోత్సవములు జరుగును. పూర్వవారంవాడు శివరాత్రి కనుక ఎప్పటి యట్లే ప్రత్యేకము జరుగుచున్నవి. ఇంతటి పవిత్రమైన అపూర్వ సందర్భమున మీ రందరు కూడ మన తరలేరు శివరాత్రి ఉత్సవ ముచకు; లి గొప్పవ సరుచుమ్మునకు మీ దే శ్రీశైలమునే; లనాడు ఉపవాసముచేసి, శ్రీశైలమున జరుగు ఉత్సవము నేత్రోత్సవముగా చేసింపి శ్రీశైలమలి కార్యమును దర్శ ము చేసుకొన్నవారి జన్మ ధన్యమగుటకు నే దేవాలయము "శ్రీశైల శిఖరం దృష్ట్వాపునర్జన్మ నవిద్యతే" అన్నట్లుగా అర్థనగ ము శివరాత్రి నాడు సందర్శమున శ్రీశైల మహాక్షేత్రమున హరిహర కాలక్షేపములు, హరికథలు, సంగీత కచేరీలు, ధర్మోపన్యాసము, భజనలు, వేద్రత అర్చనలు, పూజలు, అభిషేకములు పుష్కలముగా జరుగును. ప్రతి జిల్లా కేంద్రమునుండి శ్రీశైలమునకు శివరాత్రి ఉత్సవముల సందర్భమున బస్సులు నడుపుచున్నారు. శ్రీశైలం మహాక్షేత్రమునకు వెళ్ళుటకు సౌకర్యముగా సర్వాట్లు చేస్తున్నారు. ఈ దివ్యక్షేత్ర అవకాశాన్ని వదులుకోకండి.

శ్రీశైలం. } (సం) పైడి తిమ్మయ్య, శ్రీశైలం దేవస్థానం ధర్మ కర్తల సంఘ అధ్యక్షులు.



చేనేత వస్త్రాలు
ఏ సందర్భానికైనా తగినవి

సందర్భం
పండుగలు, పబ్బాలు

స్థలం
నవనాగరీకులు కలిసే
సంతోష సమయం

బట్టలు
చేనేత వస్త్రాలు—సాంప్రదాయక
సౌందర్యంతో సరికొత్త సమూనాలు

సరికొత్త డిజైన్లలో అత్యుత్తమమైన వస్త్రాలకు
హాండ్‌లూమ్ హౌస్
9 రత్నన్ బజార్, మద్రాసు-3

FOS-HH 405 TE

ఎన్నికలలో నెగ్గే చైనా కమ్యూనిస్టులు విడుదలపై శ్రద్ధగా పరిశీలన : శాస్త్రి వెల్లడి

తిరువేంద్రం, ఫిబ్రవరి 1—ఎన్నికలలో గెలిచిన పక్షంలో కేరళలో నిర్బంధంలో వున్న అతివాద కమ్యూనిస్టులను విడుదల చేస్తారా? అని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిని నేడిక్కడ తిరువేంద్రం విమానాశ్రయం వద్ద పత్రికా విలేకరులు ప్రశ్నించారు.

ఇది పూర్తిగా జనకమైన ప్రశ్న అని, ఈ విషయం తాము తర్వాత పరిశీలించవలసి వున్నదనీ, హోం మంత్రి ఈ విషయం పరిశీలించగలరని శ్రీ శాస్త్రి సమాధానం విజ్ఞారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీని నిషేధించే ఉద్దేశం ప్రభుత్వానికి కలదా? అన్న మరొక ప్రశ్నకు ప్రధాని సమాధానమిస్తూ, తాము అంతవరకు చేయలేదని అన్నారు.

అతివాద కమ్యూనిస్టులపై తీవ్రమైన నేరాలు మోపబడి వారిని జైలులో వుంచడం జరిగిందని ఆయన చెప్పారు.

ఇది చాల తీవ్రమైన విషయమని, దీనిని చేపడినప్పుడు అంశాలు జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నదని, వచ్చే ఎన్నికల దృష్ట్యా ఏదో ఒకటి చేయకూడదు అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆయన అన్నారు.

కేరళలో అతివాద కమ్యూనిస్టులు ఉద్యమం నిర్మాణం చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తుందని? ప్రశ్నించగా, ఈ ప్రశ్నకు తాను ఇప్పుడు సమాధానం చెప్పదలచుకోనలేదని శ్రీ శాస్త్రి చెప్పారు.

మరొక ప్రశ్నకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ, ఎన్నికల సమయంలో మరోకసారి తాను కేరళ సందర్శిస్తానని అనుకోవడం లేదని చెప్పారు.

శాస్త్రి ఎర్నాకుళం రాక

ఎర్నాకుళం, ఫిబ్రవరి 1—కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కేరళలో తన మూడురోజుల పర్యటన సందర్భంలో ప్రధాని శాస్త్రి ప్రత్యేక విమానంలో నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

ఆయనకు విమానాశ్రయంవద్ద శ్రీ రామరాజ్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

శాంతి ప్రయోజనాలకే అణుశక్తి వినియోగం

—లండన్‌లో శ్రీ స్వరణ్ సింగ్ ఉద్ఘాటన

లండన్, ఫిబ్రవరి 1 :

శాంతి పథకాలకే భారత్ అణుశక్తిని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నదని భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ పునరుద్ఘాటించారు

అణు సమస్యకు అణ్వస్త్రాల విరమణ, నిరాయుధీకరణలకోసం కృషి చేయడమే సరయిన పరిష్కారమని అన్నారు.

శ్రీ స్వరణ్ సింగ్, "చాల సరస్సరాజకీయ విషయాల మీద కామన్వెల్త్ సంబంధాల మంత్రి శ్రీ అర్థర్‌బాటమ్లేతో చర్చలు జరిపారు.

భారత్ తరపున, చర్చిల్ అంత్యక్రియలలోపాల్గొనడానికిగాను ఆయన ఇక్కడికి శుక్రవారంనాడు వచ్చారు.

ఆయన లండన్‌లో ఉన్న మూడు రోజులలోను బ్రిటిష్ ప్రభుత్వమంత్రులను, ఇంకా చర్చిల్ అంత్యక్రియలకు వచ్చిన ఇతర విదేశ రాజకీయవేత్తలతోనూ కలుసుకుని సంభాషణలు జరిపారు.

స్వదేశానికి తిరిగిబయలుదేరే ముందు భారతీయ విలేఖరులకు ఈ సమాచారాన్ని అందజేశాను.

సర్దార్ సింగ్ శ్రీ బాటమ్లేతో జరిపిన చర్చలలో భారత—పాక్ సంబంధాలు, ఇండోనీషియా, మలేషియా సంబంధాలతోపాటు ఆగ్నేసియా విషయాలు ఇంకా ఇతర విషయాలు ఉన్నాయని సర్దార్ సింగ్ వెల్లడించారు.

త్వరలో తాను కొన్ని ఆగ్నేసియా దేశాలను సందర్శిస్తానని ఆయన వెల్లడించారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, మాస్కో అణ్వస్త్ర నిషేధ సంధికై ఫ్రాన్స్ సంతకం చేయనందున ఆ ప్రభుత్వంతో భారత్ ఈ విషయాన్ని చర్చించలేదని ఆయన అన్నారు. ఆ సంధిపై సంతకాలు చేయని దేశాలన్నీ సంతకాలు చేస్తాయని మేము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

అణ్వస్త్రాల విసర్జన విషయంలోభారత్‌కు మద్దతు రానిధానికి అణ్వస్త్ర బలంలేని రాజ్యాలతో భారత్‌కు సంబంధం ఉన్నదని ఆయన చెప్పడించారు.

సమితి ఆర్థిక సంక్షోభాన్ని గురించి ప్రస్తావించి, సమితి శాంతి పరిరక్షక చర్యలకు ఆర్థిక సహాయ విషయంలో అమెరికా, రష్యాల మధ్య విభేధాలు తలెత్తినప్పటినుండి భారత్ చాలా ఆందోళన చెందుతున్నదని ఆయన అన్నారు.

"ప్రస్తుతం ఉన్న సమితి ఆర్థిక చిక్కులను తొలగించడానికి అన్నిదేశాలు ధనాన్ని ఇవ్వాలని భారత్ అభిప్రాయపడుతున్నది. అయితే కేవలం బాకీలు చెల్లించనంతమాత్రాన సమితి సాధారణ అసెంబ్లీలో వోటు హక్కు కోల్పోవాలని భారత్ అభిప్రాయపడటంలేదు" అని ఆయన అన్నారు.

"చట్టరీత్యా, రాజ్యాంగరీత్యా ఏమైనా ఉండనివ్వండి. ఈ సమస్యకు పరిష్కారం ఆచరణ సాధ్యమైన పద్ధతిలో జరగాలి. ఈ విషయాన్ని వోటింగ్‌కు పెట్టినట్లయితే, ఆ ఫలితాలేమైనప్పటికీ, ప్రపంచ సంస్థ దెబ్బతింటుంది." అనికూడా ఆయన అన్నారు.

సమితికి ప్రస్తుతం ఉన్న ఆర్థిక చిక్కులు తొలగిపోయేందుకు ఒక నిధిని ప్రారంభించి దానికి అన్ని దేశాలు విరాళాలివ్వాలన్న ఆగ్నేసియా ప్రతిపాదనను మేము సమర్థిస్తున్నాం"

"శాంతి చర్యలు తీసుకోడానికి వచ్చిన ఆవ్యానాన్లో ఆ చర్యలలో సాధారణ అసెంబ్లీ, భద్రతామండలి స్థానాల గురించి అత్యవసరంగా చర్చలు జరపడం అవసరమని మేము భావిస్తున్నాము. ఒకసారి ఇది పరిష్కారమైతే బాకీల విషయంకూడా తేలికగా పరిష్కారమయ్యేందుకు మార్గం సుకరమవుతుంది" అని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఈ విషయంపై తాను బ్రిటిష్ ప్రభుత్వ సభ్యుల సమితి సాధారణ అసెంబ్లీ, అధ్యక్షుడు, శ్రీ ఆలెక్సాండ్రోవ్—సాకే (ఘనా) లతో చర్చించడానికి అవకాశం లభించినట్లు ఆయన వెల్లడించారు.

వియత్నాం పరిస్థితులు

వియత్నాంలోని పరిస్థితులపై మాట్లాడుతూ, జెనీవా సమావేశంలాంటి సమావేశాన్ని ఒకదాన్ని జరిపి, దాని నిర్ణయాలను ఇరు పక్షాలు పాటించేటట్లుగా చేయాలని శ్రీ సింగ్ అన్నారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ వియత్నాంను తటస్థంగా వుంచాలని చేసిన ప్రతిపాదనపై భారత్ అభిప్రాయమేమిటని అడుగగా, వియత్నాంలో బాహ్యశక్తుల ప్రభావాలుపోయి మామూలు పరిస్థితులు ఏర్పడాలని భారత్ కోరుతున్నట్లు ఆయన జవాబిచ్చారు.

ఈ విషయంలో ఫ్రాన్స్, ప్రతిపాదన ప్రతిపదికగా చర్చలు జరగవచ్చుకాని ఈ విషయం పూర్తిగా క్షుణ్ణంగా చర్చించబడితేనే ఒక పరిష్కారం లభించగలదని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నాంకు శ్రీ కోసిగిన్ రాక విషయమై మాస్కో ప్రకటనపై స్వరణ్ సింగ్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

సైన్యంలో విస్తృతంగా హిందీ వాడకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : సైన్యంలో, విద్యా విషయాలలోనే కాకుండా, డిల్లు, వ్యాయామం, ఆయుధ శిక్షణ మొదలగు రంగాలలో కూడ హిందీని బోధన భాషగా "చాలావరకు" ప్రవేశ పెట్టడం జరిగిందని తెలుస్తోంది.

రాజ్యాంగంలో ఇంగ్లీషునుండి హిందీకి మారాలనే తీర్మానికి ముందునుండి కూడా సైన్యంలో హిందీ వాడకం ప్రారంభమైంది.

సైనికాధికారులు హిందీలో ఒక పరీక్ష లోకూడా ఉత్తీర్ణులు కావాలని వారిని కోరడం జరిగింది. హిందీలో ఏమో పరీక్షలు నిర్వహించబడుతున్నాయికూడా.

భారత విమానదళానికి సంబంధించినంత వరకు ఆఫీసర్లకు హిందీ ప్రాథమిక పరీక్షలు అర్థసంవత్సరం పరీక్షలలాగా జరుగుతాయి.

భారతసైన్యానికి దళంలోకూడా ప్రాథమికస్థాయిలో హిందీని బోధనా భాషగా వాడుతున్నారు. అధికారులకు సంవత్సరానికి రెండు పర్యాయాలు హిందీలో పరీక్షలు జరుపబడుతున్నాయి.

రాయలసీమలో పొగాకు పంటకు ప్రోత్సాహం

కృష్ణా, గుంటూరు గరపనేలల్లో పండించకుండా చేసే యోచనలు

గుంటూరు, ఫిబ్రవరి 2

గుంటూరు కృష్ణా జిల్లాలలోని గరప నేలల్లో [హార్డ్ సాయిల్స్] పొగాకు పండించడాన్ని త్వరలో నివారించగలరని భారత్ కేంద్ర పొగాకు సంఘం అధ్యక్షుడు శ్రీ పి. మృత్యుంజయరావుగారు ప్రకటించారు

కడప, కర్నూలు, అనంతపురంజిల్లాలలో పొగాకు పండించడానికి (మాన్‌సూన్ క్రాప్) పరిశోధనలు జరిగినవని ఇక్కడ పొగాకు రంగు, నాణ్యం ఉత్తమంగా ఉన్నట్లు ధృవపడిందని, అందువల్ల ఈ ప్రాంతంలో విరివిగా పొగాకు పండించాలని తమ కమిటీవారు నిర్ణయించారనికూడా చెప్పారు.

భారత కేంద్ర పొగాకు సంఘానికి ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన ప్రథమ పొగాకు వ్యాపారి శ్రీ మృత్యుంజయరావుగారు. రెడ్‌క్రాస్ భవనంలో జరిగిన అభినందన సభలో పైరీ విషయాలు చెప్పారు.

ఈ సమావేశానికి రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. వి. రత్నం, పి. వి. రమణరావు, వి. వాసుదేవరావు, జి. పుల్లారావు, మఖుల్, పి. వి. రాజు, డాక్టర్, సి. సుశీలా దేవిగార్లు పొగాకు వ్యాపారానికి శ్రీ రావు చేసిన సేవను ప్రశంసించారు. డాక్టర్ పి. కామయ్య వంతులు లభినందనాలు చెప్పారు.

పొగాకు "ఆగ్ మార్క్"సు ప్రవేశ పెట్టిన తర్వాత, దానిద్వారా విదేశ మారకం సంపాదన 6 నుంచి 25 కోట్ల రూపాయలకు పెరిగింది. కేంద్రానికి ఎక్సయిజు ఆదాయం 80 కోట్లు వరకు పెరిగింది.

రష్యా ప్రతినిధి వివరణ

గుంటూరు పొగాకు కాలసీలోని హాజీ నిజామ్‌ఖాన్ మహబూబ్‌ఖాన్(పొగాకు వ్యాపారస్థులు నిగమతిదార్లు) ఆఫీసు అతిథి భవనం, రీడ్రయింగ్— మెమోరియల్ హాలుకు ప్రారంభోత్సవం సందర్భంలో భారతదేశంలోని రష్యా వ్యాపార ప్రతినిధి (మద్రాసు) శ్రీ ఐ. టి. వోవినిక్ ప్రసంగిస్తూ భారతదేశం పొగాకు ఎగుమతులు ఇంకా పెంచడానికి దాని పొగాకు ప్రమాణాన్ని, నాణ్యాన్ని రాపాడుకుంటూ రావడం అవసరమని చెప్పారు. ఈ సమావేశానికి ప్రముఖ పొగాకు వ్యాపారి శ్రీ వై. కె. ఎస్. ప్రకాశరావు అధ్యక్షత వహించారు. పొగాకు వ్యాపార ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు. శ్రీయుతులు కె. రామకృష్ణ మూర్తి, చేబ్రోలు హనుమయ్య (ఎం. ఎల్. ఎ), డి. ఎస్. మూర్తి ప్రభృతులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

రష్యా ఇప్పుడు 36,500 టన్నుల పొగాకు భారత్‌నుంచి కొంటున్నది. ఇది భారతదేశం ఎగుమతిచేసే పొగాకులో సుమారుగా 50 వంతుల పైగా ఉంది. శ్రీ రహీంఖాన్ వందన సమర్పణతోను, సింధులోను సభ ముగిసింది

మూకి ఉమ్మడిగా యూదు ఆత్మహత్య

1900 ఏళ్లనాటి కథ

అరాద్ (ఇజ్రాయిలీ) జనవరి 31 : డెడ్ సీ తీరంలో జయిలుపడుతున్న యూదా (యూదు) కోట శిథిలాల్లో దొరికిన గరుకైన పెంకు వాటిమీదనున్న గరుకుగా 1900 సంవత్సరాల క్రితం ఆయుధాలుగా వాడే రిమోనిని తోస్తున్నది పురావస్తు పరిశోధకులు—ఒక పెంకు ముక్కలు అంతరం పొడుగున పున్నాయని, ఒక పెంకుమీద 'సీరు' కూడా చెక్కి వుందనీ ప్రకటించారు.

క్రీ॥ శ॥ 73లో రోమన్‌లు యూదా మీద దండెత్తినప్పుడు — బానిసలుగా లొంగిపోడంకన్న మరణం మంచిదని భావించి మూక ఉమ్మడిగా యూదులు ఆత్మహత్యలు చేసుకున్నారు ఈ 'మసాదా' కోట రోమన్‌లకు వశం కాగానే దాని రక్షకులు పదిమందిని ఎన్నుకొని, 'మీరు అందర్నీ చంపేసి ఆ తర్వాత ఆత్మహత్య చేసుకొనండి" అని ఆదేశించారు.

ఈ ఉదంతం జరిగిన పరి ఆలోచే అతి విషాద ఘట్టం. ఆ సమయంలో 'మసాదా' నాయకులతోపాటు 960 మంది సామాన్య పౌరులు, స్త్రీలు, పిల్లలుకూడా ఆత్మహత్యాంగీకార పత్రంమీద చేవ్రాలు చేశారంట. బహశా యీ పెంకు ఆయుధాలను ఆత్మహత్య కోసం యూదులు వాడుకున్నారేమో ననుకుంటున్నారు. రోమన్‌లు యూదుల స్వాతంత్ర్యాన్ని ఆపి పాన్తులను నాశనం చేసిన నాటి చరిత్రను యీ పెంకులు చెప్తున్నాయని పరిశోధకులు పూహ. క్రీ॥ శ॥ 73 లో యిది జరిగింది 70 లో మసాదా కోటలో గల 960 మంది యూదులు 6000 రోమన్‌ల చేతబడకుండా ఆత్మహత్య చేసుకున్నారని తాత్కాలిక చరిత్రకారులు వారాడు.

ఆత్మహత్యా ఒడంబడికే పత్రాల చుట్టలేమో అని అనుమానించడానికి వీలుగా రెండు పత్రాలు చిరిగిపోయిన చుట్టలు కూడా శిథిలయూదు దేవాలయ తత్వంలో వున్నాయట.

కాని ఈ పకటన చేసిన ఎర్ శ్రీయుండన్ ఈ 'థియరీ' రుజా చేయడం కష్టం అంటున్నారు.

గృహనిర్మాణ పథకాల పట్ల రాష్ట్ర ప్రభుత్వాల అశ్రద్ధ

కేంద్ర మంత్రి ఖన్నా విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకొని గృహ నిర్మాణ సమస్యను పరిష్కరించకపోతే, అహారం మాదిరిగా ఇది కూడా మరి చేయదగిన పోతుందని కేంద్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా హెచ్చరించారు

జాతీయ భవన నిర్మాణ వ్యవస్థ ఏర్పాటు చేసిన గోష్ఠిలో శ్రీ ఖన్నా మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

గృహనిర్మాణ సమస్య రోజురోజుకు క్లిష్టం అవుతూంగా, ఇందుకు ప్రణాళికలలో కేటాయించిన స్వల్ప మొత్తాలను సంతోషం రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ఖర్చుచేయడం లేదనీ, పైగా ఈ మొత్తాలను ఇతర పద్దులకు మళ్ళిస్తున్నారనీ శ్రీ ఖన్నా విమర్శించారు

సామ్యవాద సమాజంలో ఆహార వస్త్రాలకు ఇస్తున్న ప్రాధాన్యతను గృహాలకుకూడ ఇవ్వాలన్నారు.

సామ్యవాద సమాజంలో ఆహారం, బట్టలకు సమాంతరంగానే గృహసమస్య కూడ వుంటుంది తృతీయ ప్రణాళికలో గృహ నిర్మాణాలకు 200 కోట్ల రూపాయలే కేటాయించగా, వాల్గవ ప్రణాళికలో 700 కోట్ల కేటాయించేందుకు ఆయన తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. నాల్గవ ప్రణాళికలో ఎవరూ కూడా గుపారంగంలో కేటాయించబడిన మొత్తాలను ఇతర విషయాలకు మళ్ళించకూడదు. ఒకవేళ అలా ఎవరైనా చేసినట్లయితే ప్రణాళిక కేటాయింపు సరిగ్గా అంతమొత్తానికి తగ్గించబడుతుందని ఆయన హెచ్చరించారు.

పట్టణ ప్రాంతాలవారు పట్టణ ప్రాంతాలకు తరలిరావడంతో భూమిధరలు పట్టణప్రాంతాలలో పెరిగిపోయాయి, ప్రస్తుతంవున్న ఇళ్ళ పరిస్థితులలో క్షీణత్వం రావడం సంభవిస్తోంది.

ఊహాయింపుగా చేసిన లెక్కల్ల పట్టణ ప్రాంతాలలో ఒక కోటి గృహాలు, పల్లె ప్రాంతాలలో అందుకోట్ల గృహాలు నిర్మించవలసి వుంటుంది. ఈ బ్రహ్మాండమైన పనిని చేపట్టడానికి అన్ని రాష్ట్రాలలోను గృహనిర్మాణ బోర్డులను, ఒక కేంద్ర గృహ నిర్మాణ బోర్డును స్థాపించాలి.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల గృహాల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసికొనబడలేదని చెప్తూ, ఢిల్లీనుండి ఏ ప్రభుత్వోద్యోగి ఇతర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ కావడాన్ని కోరుకోడని, అందుకు ముఖ్యకారణం ఇతరప్రాంతాలలో ఇళ్ళు దొరకకపోవడమేనని ఆయన అన్నారు. ఆరురుకు రాజధానిలో కూడా లక్ష గృహాలు కావలిసివుండగా, 34,000 గృహాలు మాత్రమే అభ్యసముతున్నాయని ఆయన వెల్లడించారు.

వియత్నాం పరిస్థితి

ఫ్రాన్స్ ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : వియత్నాంలో పరిస్థితులపై ఫ్రాన్స్ ప్రతిపాదనపై భారత్ అభిప్రాయపడుతున్నది. అయితే కేవలం బాకీలు చెల్లించనంతమాత్రాన సమితి సాధారణ అసెంబ్లీలో వోటు హక్కు కోల్పోవాలని భారత్ అభిప్రాయపడటంలేదు" అని ఆయన అన్నారు.

"చట్టరీత్యా, రాజ్యాంగరీత్యా ఏమైనా ఉండనివ్వండి. ఈ సమస్యకు పరిష్కారం ఆచరణ సాధ్యమైన పద్ధతిలో జరగాలి. ఈ విషయాన్ని వోటింగ్‌కు పెట్టినట్లయితే, ఆ ఫలితాలేమైనప్పటికీ, ప్రపంచ సంస్థ దెబ్బతింటుంది." అనికూడా ఆయన అన్నారు.

నమితికి ప్రస్తుతం ఉన్న ఆర్థిక చిక్కులు తొలగిపోయేందుకు ఒక నిధిని ప్రారంభించి దానికి అన్ని దేశాలు విరాళాలివ్వాలన్న ఆగ్నేసియా ప్రతిపాదనను మేము సమర్థిస్తున్నాం"

"శాంతి చర్యలు తీసుకోడానికి వచ్చిన ఆవ్యానాన్లో ఆ చర్యలలో సాధారణ అసెంబ్లీ, భద్రతామండలి స్థానాల గురించి అత్యవసరంగా చర్చలు జరపడం అవసరమని మేము భావిస్తున్నాము. ఒకసారి ఇది పరిష్కారమైతే బాకీల విషయంకూడా తేలికగా పరిష్కారమయ్యేందుకు మార్గం సుకరమవుతుంది" అని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఈ విషయంపై తాను బ్రిటిష్ ప్రభుత్వ సభ్యుల సమితి సాధారణ అసెంబ్లీ, అధ్యక్షుడు, శ్రీ ఆలెక్సాండ్రోవ్—సాకే (ఘనా) లతో చర్చించడానికి అవకాశం లభించినట్లు ఆయన వెల్లడించారు.

వియత్నాం పరిస్థితులు

వియత్నాంలోని పరిస్థితులపై మాట్లాడుతూ, జెనీవా సమావేశంలాంటి సమావేశాన్ని ఒకదాన్ని జరిపి, దాని నిర్ణయాలను ఇరు పక్షాలు పాటించేటట్లుగా చేయాలని శ్రీ సింగ్ అన్నారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ వియత్నాంను తటస్థంగా వుంచాలని చేసిన ప్రతిపాదనపై భారత్ అభిప్రాయమేమిటని అడుగగా, వియత్నాంలో బాహ్యశక్తుల ప్రభావాలుపోయి మామూలు పరిస్థితులు ఏర్పడాలని భారత్ కోరుతున్నట్లు ఆయన జవాబిచ్చారు.

ఈ విషయంలో ఫ్రాన్స్, ప్రతిపాదన ప్రాతిపదికగా చర్చలు జరగవచ్చుకాని ఈ విషయం పూర్తిగా క్షుణ్ణంగా చర్చించబడితేనే ఒక పరిష్కారం లభించగలదని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నాంకు శ్రీ కోసిగిన్ రాక విషయమై మాస్కో ప్రకటనపై స్వరణ్ సింగ్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada 3. Editor S. Sambha Prasad Phone, Vijayawada 272 Madras: 29766, 29767 & 29747 Hyderabad: 703